PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 15.06.2012, శుక్రవారం

సంపుటి : 32 సంచిక : 02

పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ?
సంరక్షణ కొరకు...

Dr. T. Ravikumar's
రిచ్ హాస్పిటల్
రవి చిన్నపిల్లల హాస్పిటల్


పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com












## అన్నిచోట్లా వై.యస్. ప్రాభవం

## ప్రతిపక్షాలకు ఘోర పరాభవం

ఊహించిందే జరిగింది. అనుకున్న ఫలితమే వచ్చింది. మే 18వ తారీఖు నాటి 'లాయర్'లో (జగన్ అరెస్ట్ కాకముందు) చట్టం తన పని తాను చేసుకుపోతుంది, ప్రజలు తమ పని తాము చేసి చూపించబోతున్నారని పేర్కొనడం జరిగింది. ఇప్పుడు జరిగిందిదే. చట్టం తన పని తాను చేసుకుపోతే... ప్రజలు తమ పని తాము చేసుకుపోయి అధికారమదమెక్కిన పార్టీల చెంప చెళ్లుమనిపించారు.

ఆంధ్రా నేలమీద ఆడపడుచు కంటి నుండి కన్నీళ్లు రాలితే... ఆ కన్నీళ్లే వరదలవుతాయి... ఓట్ల ఉప్పెనలై ప్రత్యర్థులను ముంచుతాయి. ఆ సెంటిమెంట్ సునామీకి ఎదురొడ్డి నిలిచే వాళ్లెవరూ వుండరు. ఎదుర్కోగల సత్తా కూడా వుండదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అదే జరిగింది. దివంగత మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి సతీమణి వై.యస్.విజయమ్మ కార్చిన ఒక్కో కన్నీటిబొట్టు కాలువకట్టి వాగై, వరదై చివరకు ఓట్ల ఉప్పెన అయ్యింది. జగన్‌ను జైలులో పడేసాం... ఇక వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి దిక్కుండదనుకుని ఆనందపడుతున్న ప్రత్యర్థులు 'ఫ్యాన్' సృష్టించిన ఓట్ల తుఫాన్‌లో కొట్టుకుపోయారు.

రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీల మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన సెమీఫైనల్స్‌లాంటి ఉపఎన్నికలలో వైయస్ సానుభూతి గాలి బలంగా తోలింది. జగన్ పట్ల జనాభిమానం ప్రభంజనమైంది. విజయమ్మ ఇచ్చిన సెంటిమెంట్ ఛార్జింగ్‌తో 'ఫ్యాన్'

(మిగతా 12వ పేజీలో)





## విజయమ్మ వీరిదే...

| నియోజకవర్గం | విజేత | పార్టీ | మెజార్టీ |
|---|---|---|---|
| ఉదయగిరి | మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి | వైకాపా | 30,555 |
| తిరుపతి | భూమన కరుణాకర్‌రెడ్డి | వైకాపా | 17,975 |
| రాజంపేట | ఏ.అమరనాథ్‌రెడ్డి | వైకాపా | 38,219 |
| రాయచోటి | జి.శ్రీకాంత్‌రెడ్డి | వైకాపా | 56,891 |
| రైల్వేకోడూరు | కె.శ్రీనివాసులు | వైకాపా | 31,991 |
| అనంతపురం | గురునాథరెడ్డి | వైకాపా | 24,701 |
| రాయదుర్గం | కాపు రామచంద్రారెడ్డి | వైకాపా | 32,472 |
| పత్తిపాడు | యం.సుచరిత | వైకాపా | 16,779 |
| మాచర్ల | పి.రామకృష్ణారెడ్డి | వైకాపా | 15,479 |

## ... విజయులూ వీరే.

| నియోజకవర్గం | విజేత | పార్టీ | మెజార్టీ |
|---|---|---|---|
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి | వైకాపా | 27,403 |
| నర్సన్నపేట | ధర్మాన కృష్ణదాస్ | వైకాపా | 7,312 |
| పాయకరావుపేట | జి.బాబురావు | వైకాపా | 14,362 |
| పోలవరం | తెల్లం బాలరాజు | వైకాపా | 35,767 |
| ఆళ్లగడ్డ | భూమా శోభానాగిరెడ్డి | వైకాపా | 36,896 |
| ఎమ్మిగనూరు | ఏ.చెన్నకేశవరెడ్డి | వైకాపా | 20,103 |
| నర్సాపురం | కె.సుబ్బరాయుడు | కాంగ్రెస్ | 4,472 |
| రామచంద్రాపురం | తోట త్రిమూర్తులు | కాంగ్రెస్ | 11,919 |
| పరకాల | భిక్షపతి | టీఆర్ఎస్ | 1,562 |

నెల్లూరు నియోజకవర్గ పార్లమెంటు అభ్యర్థిగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి 2,91,745 ఓట్ల మెజార్టీతో గెలిచి ఢిల్లీలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి రెండవ ఎంపీగా విజయపతాకనెగరవేసారు.

# వై.యస్. గాలి... కాంగ్రెస్ ఖాళీ!

- ఇంతకాలం ఫలితం కోసం ఎదురుచూసిన 'గోపి'లు
- కాంగ్రెస్, తెలుగుదేశాల నుండి ఇక వలసలు

రాష్ట్రంలో చాలామంది నాయకులు తమ రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించుకోవడానికి ఈ ఉపఎన్నికల ఫలితాలనే ఆధారంగా చేసుకుని వున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ పరిస్థితి ఎలా వుండబోతుందనేది తేల్చేది ఈ ఎన్నికల ఫలితాలే! ఈ ఉప ఎన్నికలలో జగన్ సారధ్యంలోని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ క్లీన్‌స్వీప్ చేస్తే భవిష్యత్ రాజకీయాలు ఒక విధంగా, కొన్ని సీట్లు మాత్రమే గెలిస్తే మరోరకంగా వుండేది. వైయస్సార్ కాంగ్రెస్‌కు ఏ మాత్రం పది, పన్నెండు లోపు సీట్లు వచ్చి వున్నా ఆ పార్టీ మనుగడ చాలా గందరగోళంలో పడివుండేది. ఎందుకంటే జగన్ ప్రభంజనం అంతగా లేదనే సంకేతం ప్రజల్లోకి వెళ్లేది. నాయకులకూ ఆ పార్టీలోకి వెళ్లాలనే ఆసక్తి వుండేది కాదు. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. ఉప ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలలో వణుకు పుట్టిస్తున్నాయి. ఉపఎన్నికలు జరిగిన 18అసెంబ్లీలకు గాను 15స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులే, అది కూడా భారీమెజార్టీలతో గెలవడంతో తమ ఫ్యూచర్ ఏంటనేది కాంగ్రెస్ నాయకులకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. జగన్‌ను అరెస్ట్ చేయగానే కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఆళ్ల నాని, సంజయ్‌కృష్ణ రంగారావులు కాంగ్రెస్‌కే కాక తమ పదవులకు సైతం రాజీనామా చేసి జగన్ పక్షాన నిలిచారు. గతంలోనే రాష్ట్రంలోని 294నియోజకవర్గాలలో సగానికిపైగా కాంగ్రెస్ కేడర్ వైయస్సార్ కాంగ్రెస్‌లోకి వలసపోయింది. జగన్ సొంత కుంపటి పెట్టినప్పుడే కాంగ్రెస్‌లో దాదాపు 50 మంది దాకా ఎమ్మెల్యేలు ఆయన పక్షాన నిలిచారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం వారిలో చాలామందిని నయానోభయానో తన దారికి తెచ్చుకుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో వుంది

(మిగతా 12వ పేజీలో)

PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు

## స్వర్ణభారత్‌లో ప్రతిభకు పురస్కారం

విజయాన్ని సాధించినప్పుడు కాదు... ఆ విజయాన్ని అభినందించే చేతులు చప్పట్లు కొట్టినప్పుడే విజేతకు నిజమైన విజయానందం కలుగుతుంది. గత కొన్నేళ్లుగా అలాంటి ఆనందాన్నే విద్యార్థులకు అందించడంలో ముందుంటుంది వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా జిల్లా వ్యాప్తంగా మండలాల స్థాయిలో పదవతరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయాలని తల పెట్టారు. ఈ నెల 16వ తేదీన సాయంత్రం 4గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో పార్లమెంట్‌సభ్యులు యం.వెంకయ్య నాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుంది. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాజా రామిరెడ్డి ముఖ్యఅతిథిగా, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ గౌరవ అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

## బడిగంట మోగింది

ఈ నెల 14వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. రోడ్ల మీద స్కూల్ బస్సుల సందడి మొదలయ్యింది. వాస్తవంగా ప్రభుత్వ పాఠశాలలకు ఈ నెల 13వ తేదీ వరకు, ప్రైవేట్ పాఠశాలలకు ఈ నెల 5వ తేదీ వరకే సెలవులిచ్చారు. అయితే నిన్నటిదాకా మండిన ఎండలధాటికి ప్రైవేట్ పాఠశాలలను సైతం 14వ తేదీకే తెరవాలని ఆదేశించారు. దీంతో 14వ తేదీ నుండి అన్ని పాఠశాలల తలుపులు తెరచుకున్నాయి.

## ఎన్‌బికే జన్మదినం

నందమూరి బాలకృష్ణ 53వ జన్మదినాన్ని ఎన్‌బికే ఫ్యాన్స్ జిల్లా కన్వీనర్ ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో 10వ తేదీ నెల్లూరు ఆర్ఆర్ స్ట్రీట్‌లో ఘనంగా జరిగాయి. దివంగత మహానటుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి అభిమానులు పూలమాలలు వేశారు. అనంతరం కేకులను పంచి వేడుకగా బాలకృష్ణ జన్మదినవేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎన్‌బికే ఫ్యాన్స్ బాధ్యులు సురేష్‌బ్రదర్స్, ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ సిటీ ప్రెసిడెంట్ కె.గంగాధర్, ఇంకా అభిమానులు ఎ.భాషా, ఇమ్రాన్‌ఖాన్, ఎస్.కె.సుభాన్, మీరా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సుమన్ వితరణ

సినీనటుడు సుమన్ 10వ తేదీ హరివిల్లు క్రియేషన్స్ సన్మానం అందుకొనేందుకు నెల్లూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన నెల్లూరులోని విశాలక్షి వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. నగరంలో ఏదైనా మంచిపని చేయాలనే సంకల్పంతో ఆయన విశాలక్షి ఆశ్రమంలో సేదదీరుతున్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీచేశారు. శేషజీవితాన్ని భగవన్నామస్మరణతో గడపవలసిందిగా సుమన్ వృద్ధులను కోరారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు కోసూరు రత్నం, శ్రీమతి లక్ష్మి, హరివిల్లు క్రియేషన్స్ అధినేత దోర్నాదుల హరిబాబులు పాల్గొన్నారు.

## చల్లబడ్డ వాతావరణం

నైరుతి ఋతుపవనాలు అక్కడెక్కడో దోబూచులాడుతున్నాయి గాని, వాటి పుణ్యమా అని నెల్లూరులో వాతావరణం మాత్రం కాస్తా చల్లబడింది. చినుకులు పడనప్పటికి ఆకాశం మేఘావృతం అవుతుండడం, చల్లటి గాలులు వీస్తుండడంతో జనం ఊపిరి పీల్చుకుంటున్నారు. మొన్నటిదాకా ఎండలు అదరగొట్టాయి. 45డిగ్రీల దాకా కాసిన ఎండలతో ప్రజలు అల్లాడిపోయారు. వడదెబ్బకు కొందరు చనిపోయారు కూడా! ఏకంగా ఈ ఎండల దెబ్బకు స్కూళ్లను కూడా ఆలస్యంగా తెరవడం జరిగింది. ఎట్టకేలకు వాతావరణం చల్లబడిందని సంతోషిస్తున్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీనివాస కల్యాణం



కలియుగ వైకుంఠమైన తిరుమలలో జరిగే శ్రీనివాసుని కల్యాణం తిలకించలేని వారికి, ఆలోటు తీరేలా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మప్రచార పరిషత్, ధార్మికసలహామండలి సంయుక్తంగా నెల్లూరులోని చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కల్యాణ మండపంలో ఈనెల 9న స్వామి కల్యాణోత్సవం నిర్వహించడం భక్తులకు సంతోషాన్ని కలిగించింది.

సుప్రభాతసేవతో ప్రారంభించి కలశస్థాపన, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, విష్వక్‌సేనారాధనలు వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవిలను శ్రీనివాసుడు పరిణయమాడే ఘట్టాలను శ్రావణనక్షత్ర విశేషాలను రాష్ట్ర దేవాదాయ పరిపాలనా శిక్షణా సంస్థ డైరెక్టర్ చిలకపాటి విజయరాఘవాచార్యులు శ్రవణపేయంగా వివరించారు. నెల్లూరులోని మయూరి సుబ్బారావు దంపతులు, ఆల్తూరి ఆదినారాయణరెడ్డి దంపతులు, సినీరచయిత వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్, ధార్మికసలహా మండలి కార్యనిర్వాహణ అధ్యక్షుడు సి.వి.సుబ్రహ్మణ్యం, సభ్యులు వాకాటి విజయ కుమార్‌రెడ్డి, వీరిశెట్టి హజరత్‌బాబు, వీరిశెట్టి సుధాకర్, హిందూ ధర్మప్రచార పరిషత్ కో-ఆర్డినేటర్ శ్రీహరి మొదలగువారు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు చేసిన గోవింద నామస్మరణతో పాటు సంగీతజ్ఞులు గుండాల గురవయ్య, బాలార్కులు ఆలాపించిన అన్నమయ్య సంకీర్తనలతో ఆ ప్రదేశం పులకించింది. సిపిఆర్‌లో జరిగిన శ్రీదేవిభూదేవి శ్రీనివాసుల పరిణయం తిరుమలను మరిపించింది.

## అందాల నటుడు "సుమన్"కు ఆత్మీయసత్కారం




అందాల నటుడు సుమన్‌కు టౌన్‌హాలు ఆవరణలో ఈనెల 9న హరివిల్లు క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఆత్మీయసత్కారం జరిగింది. సినీదర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ, సాగర్, రేలంగి నరసింహారావు, నిర్మాతలు సి.కల్యాణ్, కాట్రగడ్డ ప్రసాద్, కిట్టూ, సినీహీరో భానుచందర్, పెళ్ళూరు సుధాకర్‌రెడ్డి, కె.వి.సుధాకర్‌రాజులు శాలువా, గజమాల, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభకు కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా సుమన్ మాట్లాడుతూ సినీజీవితంలో ఎదురైన ఎన్నో ఒడిదుడుకులలో అభిమానులు, స్నేహితులే అండగా నిలిచారన్నారు. ముఖ్యఅతిథి భానుచందర్ ఉపన్యసిస్తూ తమ 32ఏళ్ల స్నేహంలో ఈర్ష్య, అసూయలకు తావులేకుండా ఒకరికొకరం విజయాలను ఆనందించామన్నారు. సభకు ముందుగా జరిగిన సంగీత విభావరిలో వరదాచారి నేతృత్వంలో నాదప్రియ, సుష్మ, అఖిల, శ్రేయలు సుమధురంగా గీతాలు ఆలాపించగా, ఆదర్శ్ శాస్త్రీయనృత్యం, అంజనా డాన్స్ అకాడమీ బాలలు సినీనృత్యాలు ఆహూతులను అలరించాయి.

## నారాయణ ప్రభంజనం

ప్రభుత్వం ప్రకటించిన ఏఐఇఇఇ ఫలితాలలో నారాయణ విద్యాసంస్థల నుండి 10లోపు ర్యాంకులు, ఆల్‌ఇండియా స్థాయిలో బిటెక్ ఇతర కేటగిరీలలో 1, 2, 3, 4, 10వంటి అత్యుత్తమ ర్యాంకులను సాధించి నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆల్ ఇండియా స్థాయిలో అన్ని కేటగిరీలలో 100లోపు 174ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేసిన ఘనత కూడా నారాయణ విద్యాసంస్థల్లోని విద్యార్థులదే.

నెల్లూరు విభాగం నుండి 10వ ర్యాంక్ సాధించిన యం.గీత, 30వ ర్యాంకు సాధించిన సందీప్ రాజ్‌కుమార్, 64వ ర్యాంకు కైవసం చేసుకున్న సాయిసుమన్, జగదీష్‌లు, 73వర్యాంకు పొందిన సాయిచరణ్‌లతో పాటు 1000లోపు 24ర్యాంకులు, 5000లోపు 103ర్యాంకులు సాధించి తమకు తామే సాటి అని చాటిన వారు నెల్లూరు నారాయణ విద్యార్థులే.

ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సహచర విద్యార్థులు, నారాయణ విద్యాసంస్థల అధ్యాపకులతో ఈ సంతోష సమయాన్ని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ విజయశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పంచుకున్నారు. మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా నారాయణ విద్యాప్రణాళిక, పరీక్షా విధానం, విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సమష్టి సహకారంతోనే ఈ విజయాలు స్వంత మయ్యాయన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన అవసరం

\- డా॥హరితారెడ్డి

ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, పొగాకు ఉత్పత్తుల వాడకంలో శ్రద్ధ వహించి అవగాహనతో ఆరోగ్యసూత్రాలు పాటిస్తే క్యాన్సర్ బారినపడే అవకాశం ఉండదన్నారు ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు హరితాదేవి. నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో 10వతేదీ ఆమె క్యాన్సర్ అవగాహనపై విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మానవాళిని కబళిస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు కొంచం అవగాహన పెంచుకుంటే దానినుంచి దూరంగా వుండవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ సర్వేలెక్కల ప్రకారం 14 మిలియన్ల మంది ప్రస్తుతం క్యాన్సర్‌వ్యాధితో బాధపడుతున్నారని ఆమె అన్నారు. ప్రత్యేకంగా పొగాకు ఉత్పత్తుల వాడకంపై ఆమె వివరించారు. సమావేశంలో డాక్టర్ సి.ఆర్.రెడ్డి, డాక్టర్ సునీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆదర్శం

దళిత విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు సాగాలంటే డా॥బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు రాష్ట్ర దళిత సేన జిల్లా అధ్యక్షుడు అరవపూర్ణప్రకాష్. దళిత బహుజనులు సంఘటితంగా బిసి, ఎస్సీ, మైనారిటీల వారితో పాటుగా అగ్రవర్ణాలలో వున్న నిరుపేదల సమస్యలపై కూడా పోరుచేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. దివంగత మాజీ దళితశాసనసభ్యుడు జోగి మస్తానయ్య విగ్రహాన్ని గూడూరులో స్థాపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గూడూరు అంబేద్కర్ భవన్‌లో 10వతేదీ ఏర్పాటుచేసిన దళిత విద్యార్థిసేన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో మస్తానయ్య కుమారుడు జోగి శ్రీకాంత్, నరేంద్రకుమార్, లవకుమార్, మునిరాజా, శివనారాయణ, సుబ్బారావు, ఎల్‌వి సుబ్బయ్యలు పాల్గొన్నారు.

## 'యాదేరఫీ'



క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం జరుగుతున్న "యాదేరఫీ" మ్యూజికల్‌నైట్ ఈయేడు కూడా నెల్లూరులోని అనిల్‌గార్డెన్స్‌లో ఈ నెల 9న మహ్మద్‌రఫీ కల్చరల్ అకాడమీ నేతృత్వంలో అందర్నీ అలరించింది. సుమధుర గాయకుడు మహ్మద్‌రఫీ గీతాలను ఆస్వాదించే అభిమానులు 18సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా జరపడం అభినందించదగ్గ విషయం. ఈ సందర్భంగా "కళాబంధు" టి.సుబ్బరామిరెడ్డిని అకాడమీ సత్కరించింది. ఆయన తన సహాయసహకారాలను అకాడమీకి అందిస్తానని మాటిచ్చారు.

## ఐసెట్‌లో 93శాతం విజయం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాలో ఐసెట్ పరీక్షా ఫలితాలలో 93శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారన్నారు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ వి.నారాయణరెడ్డి. ఈ పరీక్షకు 4,621మంది విద్యార్థులు హాజరు కావలసివుండగా కొంతమంది గైర్హాజరైనారని ఆయన పేర్కొన్నారు. ఐసెట్‌లో 4,387మంది ఉత్తీర్ణులైనారని ఆయన వివరించారు. కాగా ఉత్తీర్ణత సాధించినవారికి అడ్మిషన్ల ప్రక్రియను ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని త్వరలో తేదీలు ఖరారుచేసి ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

## బజాజ్ అలయంజ్ ఉద్యోగుల రక్తదానం

నెల్లూరులోని మద్రాసుబస్టాండ్ దగ్గర గల బజాజ్ అలయాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఈనెల 11న రక్తగాన శిబిరాన్ని నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధపడే పిల్లలకోసం బజాజ్ అలయంజ్ రాష్ట్రవ్యాప్తంగా "అంకురం" పేరుతో రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసినట్టు తెలిసింది. నెల్లూరులో ఈ శిబిరాన్ని జిల్లా జైలు అధికారి ఎస్.రాజారావు ప్రారంభించారు. డిఎస్ఆర్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ కృష్ణమూర్తి పర్యవేక్షణలో బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు రక్తదానం చేశారు. తలసేమియా వ్యాధిగ్రస్థులకు పక్షంరోజులకొకసారి రక్తమార్పిడి చేయాల్సి వుండడంతో ఈ శిబిరం ద్వారా వారికెంతో కొంత మేలుకలుగుతుంది.

PDF Compressor Free Version







# వెల్లువలా ఓటరు...

## ప్రభుత్వ వ్యతిరేకతే మేటరు!

**నెలరోజులపాటు ఒక యజ్ఞంలా సాగిన ఎన్నికల ప్రహసనం ముగిసింది. ఫలితాలు కూడా ముందు నుండి ఊహిస్తున్నట్లే వచ్చాయి. ఉపఎన్నికలలో భారీపోలింగ్ నమోదైనప్పుడే ప్రజలలో ప్రభుత్వం పట్ల ఏ స్థాయిలో వ్యతిరేకత వుందో తేటతెల్లమైంది. నెల్లూరు లోక్‌సభకు 71.50శాతం, ఉదయగిరి అసెంబ్లీకి 77శాతం పోలింగ్ నమోదయ్యింది. 2009ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ పరిధిలో పోలింగ్ తగ్గింది కాని, ఉదయగిరి అసెంబ్లీ పరిధిలో మాత్రం పెరిగింది. ముఖ్యంగా ఉపఎన్నికలలో మహిళల ఓట్లు పెద్దఎత్తున పోల్ కావడం విశేషం. సాధారణంగా ప్రతి ఎన్నికలలోనూ ఉదయం 8గంటలకల్లా పోలింగ్‌బూత్‌లలో పురుషులు క్యూకట్టేవాళ్లు. కాని నిన్నటి ఎన్నికలలో మాత్రం ఎక్కువశాతం పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ మొదలు కాకముందే మహిళలు ఇంట్లో పనులు కూడా చేసుకోకుండా వచ్చి క్యూలలో నిలబడ్డారు.**

జిల్లాలో దాదాపు నెలరోజుల పాటు మూడు ప్రధాన రాజకీయపార్టీలు జోరుగా ప్రచారం సాగించాయి. ప్రచారం విషయంలో తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి మొదటినుండి వెనుకబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి తరపున మాత్రం విస్తృతంగా ప్రచారం జరిగింది. నెల్లూరు లోక్‌సభ స్థానం నుండి సుబ్బరామిరెడ్డి కాకుండా ఇంకెవరన్నా అభ్యర్థి అయ్యుంటే కాంగ్రెస్ పోటీలో కూడా వుండేది కాదు.

ఇక ఎన్నికలన్నాక డబ్బు, మద్యం పంపిణీ సర్వసాధారణమే. డబ్బును చిల్లపెంకులు మాదిరిగా వెదజల్లారు. గెలుపుమీద ఏ మాత్రం ఆశ లేని తెలుగుదేశం పార్టీ లోక్‌సభ పరిధిలో ఓటర్లకు డబ్బు పంపిణీ చేయలేదు. కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలు మాత్రం పలు మండలాలలో ఓటర్లకు పచ్చనోట్లు పంచాయి. ఓటుకు 300 నుండి వెయ్యిరూపాయల దాకా ఇచ్చారు. ఉదయగిరి నియోజకవర్గంలో అయితే మూడు ప్రధానపార్టీలు కూడా ఓటుకు 500రూపాయల లెక్కన పంచాయి.

చిన్నచిన్న సాంకేతిక కారణాలవల్ల అక్కడక్కడా ఈవీయంలు మొరాయించినా, కొద్ది సమయంలోనే బాగైపోయాయి. చౌదరిపాళెం, రాచర్లపాడు గ్రామాల ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. చౌదరిపాళెంలో ఒకే ఒక ఓటు నమోదైంది. నెల్లూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి మండవ వెంకటరావు ఓటది. మిగిలిన వారంతా బహిష్కరించారు.

లోక్‌సభ పరిధిలో అక్కడక్కడా స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ముందుగానే అన్ని పోలింగ్‌బూత్‌ల వద్దకు భారీగా పోలీసులను దించడంతో గొడవలకు ఆస్కారం లేకుండాపోయింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు, కొందరి ఓట్లు గల్లంతు కావడం, ఓటరు కార్డు వున్నా ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడం వంటివి అక్కడక్కడా చోటుచేసుకున్నాయి.



ఓటింగ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ దంపతులు



ఓటింగ్‌లో పాల్గొన్న ఆర్టీసీ మాధవీలత దంపతులు

నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం తీసుకుంటే మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గంలో 80శాతం ఓట్లు నమోదుకాగా, అతి తక్కువగా నెల్లూరు నగర నియోజకవర్గంలో 55శాతం పోలింగ్ నమోదైంది. నెల్లూరురూరల్‌లో 61శాతం, కావలిలో 60.5శాతం, కోవూరులో 76.7శాతం, ఉదయగిరిలో 77శాతం, ప్రకాశం జిల్లాలోని కందుకూరులో 78.3శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం వరకు పోలింగ్ వేగంగా సాగి, ఒంటి గంట తర్వాత కాస్తా మందగించింది. మళ్లీ 4 నుండి 5గంటల మధ్య ఊపందుకుంది. ప్రధానపార్టీల అభ్యర్థులు టి.సుబ్బరామిరెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వంటేరు వేణు గోపాలరెడ్డిలు పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ క్యూలలో వున్న ఓటర్లకు అభివాదం చేసుకుంటూ వెళ్లారు. జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, ఎస్పీ బి.వి.రమణ కుమార్, జాయింట్‌కలెక్టర్ సౌరభ్‌గౌర్‌లు పోలింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. కొత్తగా ఓటు హక్కుపొందిన యువతీయువకులు ఈ ఎన్నికలలో తమ ఓటు హక్కును ఎంతో ఉత్సాహంతో వినియోగించుకోవడం విశేషం.







## లేచింది మహిళాలోకం

ఈ ఉపఎన్నికలలో మహిళలు తమ సత్తా చాటారు. నెల్లూరు లోక్‌సభ పరిధిలోకి వచ్చే జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో మహిళలు పెద్దఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరు నియోజకవర్గాలలో పురుష ఓటర్లు 5,57,515 మంది వుండగా 4,16,347 మంది తమ ఓట్లు వేసారు. మహిళా ఓటర్లు 5,93,316 మంది వుండగా 4,18,112మంది ఓట్లు వేసారు. కావలి నియోజకవర్గంలో 71,048మంది పురుషులు, 73,142మంది మహిళలు, ఉదయగిరి నియోజకవర్గంలో 80,144మంది పురుషులు, 79,879మంది మహిళలు, నెల్లూరురూరల్‌లో 61,066మంది పురుషులు, 59,915మంది మహిళలు, నెల్లూరు నగరంలో 50,005మంది పురుషులు, 47,623 మంది మహిళలు, కోవూరులో 82,151మంది పురుషులు, 84,646మంది మహిళలు, ఆత్మకూరులో 71,993మంది పురుషులు, 72,907 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.


# DEPARTMENT OF SCIENCE & TECHNOLOGY

## Ministry of Science & Technology

# INSPIRE

**(INovation in Science Pursuit for Inspired REsearch)**

## Internship Science Camp

**(for Intermediate & Class XI & XII students)**

**17 - 21 June 2012 (5 Days)**

- Students studying Intermediate & Class XI and XII
- 150 students shall be selected based on Class X marks (90% for State Board, 93% for CBSE and 92% for ICSE)
- All the expenses for the travel, food and accommodation shall be met with by the organizers.
- The Programme focuses on Mathematics, Physics, Chemistry, Biology and Earth Sciences.
- Students will be selected based on their proven merit. Only **150** students will be finally shortlisted.
- Inspiring Lecture-cum-interactive sessions will be conducted by eminent Resource persons and academicians of National and International repute.

*Organized by*

# VIKRAMA SIMHAPURI UNIVERSITY

**Nellore - 524 003, Andhra Pradesh**

# ప్రభాతం

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచంలోనే పెద్దది. కాని ఇక్కడి ఎన్నికల వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనది! భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ కంటే గల్ఫ్ దేశాలలో రాజుల పాలన, ఆఫ్రికా దేశాలలో నియంతల పాలన మేలనిపిస్తుంది. ఆ దేశాలలో ప్రజాధనానికి విలువ వుంటుంది. రాజులు, నియంతలు వ్యక్తిగతంగా తమ సొంత లాభాలు చూసుకున్నా, ప్రజాధనం దుర్వినియోగమయ్యే అవకాశం మన దేశంలోలాగా వుండదు.

మన దేశంలో ఆరోగ్యప్రదమైన రాజకీయ వాతావరణం, అభివృద్ధికి దోహదపడే ఎన్నికల విధానంగాని లేదు. ఎన్నికల్లో నిలబడాలంటే కోట్లు వుండాలి. ఓట్లు సంపాదించుకోవాలంటే వందనోట్లు పంచిపెట్టాలి. ఓట్లను ఎవరు ఎక్కువగా కొనగలిగితే వాళ్లే ప్రజాప్రతినిధులు.

మొన్న మన రాష్ట్రంలో జరిగిన ఒక లోక్‌సభ, 18అసెంబ్లీ ఉపఎన్నికల తీరు తెల్సుకుంటే పరిశీలిద్దాం. ఈ ఉపఎన్నికలు రావడమే పెద్ద దండగ. ఈ ఎన్నికలొచ్చింది ప్రజల కోసం కాదు. లేదా ఏదంకున ప్రభుత్వాలను కూల్చేయడానికి కాదు. ఒక నాయకుడికి మద్దతుగా ఒక ఎంపీ, 17మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నికలు దాపురించాయి. ఎన్నికలలో గెలవడం, గెలిచిన తర్వాత పంతాలకుపోయి రాజీనామాలు చేయడం, తిరిగి సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి రాజీనామాలు చేసిన వాళ్లే గెలవడం... ఇదే ఈ ఎన్నికల నిర్వహణలో అంతర్యం. ఈ మధ్యంతా తెలంగాణ సెంటిమెంట్ పేరుతో కేసీఆర్ చేసిందదే! ప్రస్తుత ఉపఎన్నికలలో జరిగింది కూడా అదే!

## కంపుకొట్టిన ఎన్నికలు

నెలరోజుల పాటు రాష్ట్రంలో వివిధపార్టీలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే ఎక్కడా ప్రజా సమస్యలు ప్రస్తావనకు రాలేదు. అభివృద్ధి పనుల ఊసేలేదు. ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడమే ఈ ఎన్నికలలో ప్రధానాంశం. ఇలాంటి ఎన్నికల విధానం ఈరోజు మనకు అవసరమా?

రాజీనామాలు చేసిన వాళ్లనే తిరిగి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం కోసం ఇంత పెద్ద ప్రహసనం అవసరమా? ఐదేళ్లకోసారి రావాల్సిన ఎన్నికలు రాజకీయ పార్టీల ఆడుతున్న డ్రామాలవల్ల ఏడాదికి, రెండేళ్లకే వస్తున్నాయి. మరి ఈ ఖర్చంతా ఎవరు భరించాలి. అభ్యర్థుల ఖర్చు సహజమేగాని! ఒక చోట ఒక అభ్యర్థి 10కోట్లు దాకా ఖర్చుపెట్టారంటే పదవులను అడ్డంపెట్టుకుని వందలు, వేలకోట్లు దోచుకునేవారే వుంటారు. అభ్యర్థులను తీసి పక్కనపెడితే ఈ ఉపఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వ ఖజానా మీద వందలకోట్ల రూపాయల భారం పడుతుంది. అంటే అభ్యర్థుల రాజీనామా డ్రామాలకు లక్షలాది మూల్యం చెల్లిస్తున్నది ప్రజలే! ఈ నెల 12న నేదీన రాష్ట్రంలో జరిగిన ఉపఎన్నికలనే పరిశీలిద్దాం. కేంద్రం నుండి భారీసంఖ్యలో పారామిలటరీ దళాలను దించారు. నెల రోజుల పాటు పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖ యంత్రాంగాన్ని వాడుకున్నారు. 14జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆ జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ ఆగిపోయాయి. ఇక అధికారులైతే ఓటు హక్కు వినియోగించుకోవడంటూ చేసిన ప్రచారార్భాటాలకు కోట్ల రూపాయలు ఖర్చయిపోయాయి. అంతేకాదు... ఎన్నికలలో డబ్బు, మద్యం పంపిణీని నియంత్రించేందుకు పోలీసు తనిఖీలను విస్తృతం చేశారు. రాజకీయపార్టీలు ఎంతో జాగ్రత్తగా ఓటర్లకు తమ డబ్బులను చేర్చాయి. పోలీసుల తనిఖీలలో చిక్కిందల్లా సన్నవ్యాపారులు, ఇతర అవసరాల కోసం తీసుకెళుతున్న వారి డబ్బే! ఎన్నికల కమీషన్ మాత్రం మేం పకడ్బందీగా పోలింగ్‌ను నిర్వహించామని పంతలు గుస్తు కుంటుంది. వాస్తవంగా చూస్తే గతంలోకంటే ఎన్నికల నిర్వహణ లోపభూయిష్టంగా మారింది. గతంలో కొన్ని ప్రత్యేకప్రాంతాలలో మాత్రమే ఓటర్లకు డబ్బులిచ్చే వాళ్లు. ఇప్పుడు అందరికీ డబ్బులిచ్చే సంస్కృతి వచ్చేసింది. ఇప్పుడు ఎన్నికల వాతావరణం ఎక్కడిదాకా వచ్చిందంటే అసెంబ్లీకి 20కోట్లు, లోక్‌సభకు 50కోట్లు వుంటేగాని పోటీలో దిగే పరిస్థితి లేదు. భారత రాజకీయవ్యవస్థ ఇప్పటికే 80శాతం మంది నేరచరితులు, అవినీతిపరులతో నిండిపోయింది. అది వందశాతం పూర్తికావడానికి ఎంతోకాలం సమయం పట్టకపోవచ్చు.

ఈ ఉపఎన్నికలలో ఇంకో కొత్త విషయం ఏమిటంటే ఏ పార్టీ వాళ్లు కూడా తాము చేసిన అభివృద్ధి గురించో, ఏం చేయదలుచుకున్నారో ప్రచారం చేసుకోలేదు. ఒకరిమీద ఒకరు దుమ్మెత్తిపోసుకోవడానికే సరిపోయింది. అధికారంలో వున్న కాంగ్రెస్ నాయకులైతే జగన్నామస్మరణతో సరిపెట్టారు. జగన్ అవినీతినే వాళ్లు ప్రధాన ప్రచారాంశం చేసుకున్నారు. గల్లీ స్థాయి నాయకుల నుండి ఢిల్లీ పెద్దల వరకు జగన్‌ను తిట్టిపోసారు తప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం ఒరగబెట్టిందో చెప్పలేకపోయారు. తెలుగుదేశంపార్టీది ఇదే ధోరణి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులైతే పూర్తిగా సెంటిమెంట్‌ను రెచ్చగొట్టారు.

ఎన్నికలలో వ్యక్తిగత అంశాలు, సెంటిమెంట్లు ప్రధాన ఎజెండా అంశాలవుతున్నాయి. నీకి మాటున అభివృద్ధి అనేది అట్టడుగు అంశంగా మారుతుంది. ఈ గబ్బు ఎన్నికల వ్యవస్థను మార్చనంతవరకు మన రాజకీయాలను అంటిన దబ్బు జబ్బు వదలదు.

## అంతర్జాతీయం

- తమ డిమాండ్లు నెరవేర్చాలని సమ్మెలో పాల్గొన్న 300మంది పైలట్లను ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు ఎయిరిండియా యాజమాన్యం ప్రకటించింది.
- ఈజిప్టు మాజీనియంత హోస్నీ ముబారక్ ఆరోగ్యం విషమంగా వుంది. ఆయన జైనాలో యావజ్జీవిత ఖైదీగా వుంటున్నారు.
- భారత బ్యాడ్మింటన్ స్టార్, సైనా నెహ్వాల్ ప్రతిష్ఠాత్మకమైన థాయిలాండ్ ఓపెన్ గ్రాండ్‌ప్రీ టైటిల్‌ను గెలుచుకున్నారు.
- విదేశాల్లోవున్న భారతీయుల నల్లధనాన్ని దేశానికి తెప్పించే చర్యలు తీసుకోకపోతే ఆగష్టు 9వ తేదీ నుండి ఢిల్లీలో ఆందోళన చేపడతానని యోగా గురువు బాబా రాందేవ్ కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు.
- ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ లోక్‌సభ స్థానం నుండి ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ భార్య డింపుల్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- పంజాబ్‌లోని మోత్వాపూర్ విశ్వేశ్వరయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన 11మంది విద్యార్థులు ఒక సూపర్ కారును రూపొందించారు. లీటర్ పెట్రోల్‌తో 240కిలోమీటర్లు పరిగెత్తడం దీని స్పెషల్.
- భారత ప్రధాన ఎన్నికల కమీషనర్‌గా వి.ఎస్.సంపత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.
- బిసిల్లో మైనారిటీలకు 4.5శాతం సబ్ కోటాపై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. వెనుకబాటుగా ఓబీసీలకు అమలులోవున్న 27శాతం రిజర్వేషన్‌లను విడగొట్టి ప్రత్యేకంగా ముస్లింలకు 4.5శాతం రిజర్వేషన్‌లో కేటాయించడానికి ప్రాతిపదిక ఏమిటని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది.
- ఆఫ్ఘనిస్థాన్‌లో సోమవారం సంభవించిన భారీభూకంపంతో సుమారుగా వందమంది చనిపోయినట్లు అంచనా!
- 2009లో ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థి జస్జిందర్ సింగ్(23)ను హత్యచేసిన ఆస్ట్రేలియన్ గ్రాంట్‌మూర్‌కు మెల్‌బోర్న్ కోర్టు మూడేళ్ల జైలుశిక్ష విధించింది.
- అవినీతి వ్యతిరేకపోరాటంలో అన్నాహజారే బృందం సోనియాగాంధీపై విమర్శలు చేయడం లేదని, కేవలం ప్రధాని మన్మోహన్‌సింగ్, ఆయన మంత్రివర్గ సహచరులను మీద ఆరోపణలు చేస్తుందంటూ ద్వారాన లాభం లేదని జనతాపార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యస్వామి పేర్కొన్నారు.

## వార్త వ్యాఖ్య

| | | | |
|---|---|---|---|
| వార్త | :- | నా సీటీని వైయస్ కాజేసారు. | - కేసీఆర్. |
| వ్యాఖ్య | :- | మందులో కలుపుకోవడానికి రాత్రి నీళ్లు తగ్గాయా? ఏంటి? | |
| వార్త | :- | మీ పిల్లల్ని జగన్‌లా పెంచొద్దు. | - చంద్రబాబు. |
| వ్యాఖ్య | :- | ఒక జగన్‌కోనే తెరమరుగయ్యారు... ఇంతమంది జగన్‌లొస్తే తట్టుకోగలరా? | |
| వార్త | :- | అవినీతిపరులకు గుణపాఠం చెప్పాలి. | - జె.పి. |
| వ్యాఖ్య | :- | గుణపాఠాలను పుస్తకాలుగా ముద్రించి రాజకీయనాయకులకు పంపిణీ చేస్తే సరి! | |
| వార్త | :- | ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. - కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి పవార్ సూచన. | |
| వ్యాఖ్య | :- | ఇప్పుడు తీసుకున్న కఠిననిర్ణయాలతోనే జనం అల్లాడుతున్నారు... | |
| వార్త | :- | పెట్రోల్ ధర తగ్గుతుంది. | - ప్రణబ్ ముఖర్జీ. |
| వ్యాఖ్య | :- | రూపాయి తగ్గిస్తే పదిరూపాయలు పెంచుతారని జనం భయపడుతున్నారు. | |
| వార్త | :- | నంద్యాలలో 420కి పదిరెట్లు ఎక్కువ. | - కోలా కృష్ణమోహన్. |
| వ్యాఖ్య | :- | 420 X 10 అంటారు. | |
| వార్త | :- | ఈవీఎంలపై అనుమానాలొద్దు. | - వీఎస్ సంపత్. |
| వ్యాఖ్య | :- | అనుమానాలు వాటి మీద కాదు, వాటిని తయారుచేసిన మనుషుల మీద! | |
| వార్త | :- | రాష్ట్రం అధోగతికి సోనియా, మన్మోహనే కారణం. - సీపీఐ నేత బి.వెంకటరెడ్డి. | |
| వ్యాఖ్య | :- | ఒక్క రాష్ట్రమేంటి... దేశమే అధోగతిపాలైపోతుంది... | |
| వార్త | :- | నా జన్మ ఎనుక జగన్ హస్తం. | - కె.ఎ.పాల్. |
| వ్యాఖ్య | :- | ఆయనని ఆయన చూసుకోలేకుంటే మధ్యలో మీ గోడవను పట్టించుకుంటారా? | |
| వార్త | :- | దేశద్రోహులనైనా శిక్షించండి. | - ప్రభుత్వానికి అన్నాహజారే సూచన. |
| వ్యాఖ్య | :- | దేశద్రోహి అయితే పదవులు కట్టబెడతారుగాని, ఎందుకు శిక్షిస్తారు. | |
| వార్త | :- | భవిష్యత్తు వారసత్వ పార్టీలదే. | - బొత్స. |
| వ్యాఖ్య | :- | మీ వెన్నెముకే ఏమీ పెట్టుకోలేరన్నమాట! | |
| వార్త | :- | ముగిసిన రాష్ట్రపతి ఎన్నికల సమరం! | |
| వ్యాఖ్య | :- | దీనిని బంధించి నామ సంవత్సరం అనడంకంటే ఎన్నికల నామ సంవత్సరం అంటే కరెక్టేమో! | |

## అనర్హులుగా చేయాలి

ఇటీవలి ఉపఎన్నికలలో పుంజీ నియోజకవర్గంలో ప్రజల ఎన్నుకుని పదవుల్లోకి వెళ్లిన ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి మళ్లీ పోటీచేసి గెలవడం ప్రజాస్వామ్యానికి విఘాతం. ఇలాంటి రాజీనామాలు చేసిన వారిని అనర్హులుగా ప్రకటించాలి.

- ఎస్. రాజేష్, నెల్లూరు.

## ప్రైవేటు దవాఖానాలకు బిల్లు

కార్పొరేట్ ఆసుపత్రులు రోగుల నుండి లక్షలు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం వీటిపై నియంత్రణ విధించాలి.

- ఎమ్. వెంకటేశ్వర్లు, హైదరాబాద్.

## మోడీ నాయకత్వం కావాలి

దేశానికి మోడీ వంటి సమర్థ నాయకత్వం అవసరం.

- చక్రపాణి.


## అవినీతి నిర్మూలనకు

అవినీతి నిర్మూలనకు ప్రజలు పోరాడాలి.

- ఎల్. సత్యనారాయణ.

● చక్కెరచేదు

# సహకారం ప్రైవేటు పరంకానుందా?



నెల్లూరుకు సమీపంలోని కోవూరు మండల పరిధి పోతిరెడ్డిపాలెం వద్ద గల కోవూరు సహకార చక్కెర కర్మాగారం ఆది నుంచి రైతులను, ఉద్యోగస్థులకు కంట నంగానే ప్రతి సంవత్సరాలుగా రైతులు, కూలీలు కూడా బకాయిలకోసం కర్మాగారం చుట్టూ తిరుగుతూ వుండటం సామాన్యమే. పాలకమండలి వున్నా, జిల్లా కలెక్టర్ పాలనలో వున్నా చక్రం తిప్పేది మాత్రం చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్. డైరెక్టర్లలో కొందరు, కొంతమంది ఉన్నతస్థాయి అధికారులూ. సాధారణ ఉద్యోగుల విషయం అలా వుంచితే నెలలుగా మొదలు సిబ్బంది అంతా రోజువారీ వేతనాల వారే. అయితే వీరికి నెలకోక సారి మొత్తం ఇస్తారు. అదీ ఒక్కొక్కసారి రెండు, మూడు నెలలుపట్టినా పట్టుంది.

నెల్లూరుజిల్లాలో సహకారరంగంలో ఉన్న ఏకైక కర్మాగారం కోవూరు సహకార చక్కెర కర్మాగారమే. ఈ కర్మాగారం సంవత్సర ఆదాయ వ్యయాలు చూస్తే ఎప్పుడూ నష్టాలే. అప్పులు కోట్లలో వుంటాయి. క్రషింగ్ సామర్థ్యం ఉండి కూడా రైతులకు గిట్టుబాటు కావటంలేదు. ఒకప్పుడు విరివిగా చెరుకు సాగుచేస్తున్న రైతులు, ప్రస్తుతం ఇతర పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. కోవూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ షేర్లు ఒకప్పుడు రైతులు పోటీపడి కొన్నారు. షేర్ల నిబంధనల ప్రకారం ఎకరాల మొత్తం దక్కకపోతే చెరుకు సాగుచేస్తుండేవారు. ప్రస్తుతం షేర్లు అమ్ముకోకుండా, చెరుకు సాగుచేయకుండా వున్న రైతులు చాలా మంది ఉన్నారు. ఎందుకంటే షేర్లున్న దాని వల్ల వచ్చే ఆదాయం ఏమీలేదు. ఉన్నందు వల్ల ఎప్పుడైనా ఆదాయం వస్తే అవకాశం ఉంది. షేర్లు లేకపోతే చెరుకు సాగుకు అనుమతి దొరకటం కష్టమౌతుంది.

వాస్తవంగా చక్కెర కర్మాగారం బాగా అభివృద్ధి చెందిందనే చెప్పాలి. ప్రభుత్వం నుంచి ఒకప్పుడు భారీగానే బడ్జెట్ అందేది. అలాగే, రుణ సంస్థలు కూడా రుణాలిచ్చాయి. అయితే అప్పులకు వడ్డీలు చెల్లించటం ఇతర మెయింటెనెన్స్ ఖర్చులకు వ్యయం భారీగా చూపిస్తూ పోయారు. 'గజం' మొదట నుండి కొంత మంది కుదురుకున్నారు. వారి వారి సంబంధాల కొందరు నేటికీ కొనసాగుతున్నారు.

ఒక చిన్న ఉదాహరణ ఏమిటంటే పని జరిగినట్లుగా చూపించి ఆదాయం చేసుకొనేందుకుగాను, ఏదో సాకుతో, గోడౌన్‌లో ఒక ప్రక్క సర్దకపోయిన చక్కెర బస్తాలను మరో ప్రక్కకు మళ్లిస్తారు. అందుకుగాను బస్తాకు ఇంత అని కూలీ ఉంటుంది. అది కూలీలకు అందేదెవరికి నాలుగోవంతు కూడా వుండదు. ఇది చాలా చిన్నది. ఇలాంటి చిన్నా పెద్ద సంస్థలు కూడా జరుగుతుంటాయి. ప్రస్తుత కర్మాగార పరిస్థితిని పరిశీలిస్తే కర్మాగారంలో ఒకప్పుడు అంతో ఇంతో పత్రం తప్పు తమపై అధికారుల మన్ననలు పొంది పదవీవిరమణ పొందినవారు తమ బకాయిలకోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఇటువంటి వారు ఇప్పుడు 35మంది వున్నారు.

సాలీనా మూడు లక్షల టన్నుల చెరుకు క్రషింగ్ సామర్థ్యం వున్న ఈ కర్మాగారం రైతులకే ఐదు కోట్ల రూపాయల బకాయి ఉందంటే ఏమనాలి. ఉపఎన్నికల ప్రచారంలో జగన్, టిడిపిలు చెరుకు రైతుల బకాయిలను చెల్లిస్తామన్నారు. విశ్రాంత ఉద్యోగులకు మాత్రం మొండి చెయ్యి చూపించి వున్నారు. 2008 నుండి 2012 వరకూ పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు అందవలసిన గ్రాట్యుటీ, పీఎఫ్‌లోని అరియర్స్, ఓటీ వేతనాలు, పదోన్నతి బకాయిలు, గ్రాట్యుటీ ప్రైవేట్, భవిష్యనిధి తదితరాలు ఈ రోజుకూ అందలేదంటే అసలు ఇది కర్మాగారమేనా? అనిపించకమానదు.

ఉద్యోగులకు, రైతులకు సహకరించాల్సిన కర్మాగారం పాలకమండలి పెద్దలకు, ఉన్నతాధికారులకు ఆదాయ వనరుగా మారిపోయింది.

అంతో ఇంతో రైతులకు ఉపయోగపడుతుండిన ఈ కర్మాగారాన్ని ఇటీవల మంత్రివర్గంలో ఒకాయన అప్పనంగా ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించేందుకు ప్రయత్నించి విఫలుడైనాడు.

ఈ కర్మాగారాన్ని చక్కగా, రైతులకు అనుకూలంగా ఉండేలా చూడటంకంటే అప్పులు భారీగా చూపి, నిర్వహణ కష్టమని చెప్పి, తప్పుదాల మీద తప్పుదాలు చేస్తూ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన అవసరం జిల్లా ఉన్నతాధికారులకు, షేరుదారులైన చెరుకు రైతులకు ఎంతైనా ఉంది.

# ఆరు దశాబ్దాలుగా ఎస్సీలమే!

## శంబన్ కులస్థులు

శంబన్, ఇదో కులం. అల్లూరు మండలంలో ఈ కులం పేరుతో సముద్రతీర ప్రాంత గ్రామం కూడా వుంది. శంబన్ కులస్థుల్లో కొంత శాతం విద్యావంతులు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులుగా నిరూపించుకోలేదు. పెద్దస్థాయిలో పదవులు కూడా వున్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండల పరిధిలోని సౌత్‌మోపూరు గ్రామంలో శంబన్ కులస్థులు 10వ తేదీన ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ కులస్థులు ఒకప్పుడు బాగా వెనుకబడినవారే. గతంలో వీరిని 'చండాల' అని పిలవటం కూడా కద్దు. 1950నుండి వీరిని ఎస్సీలుగా పరిగణించటం జరిగిందనేది వీరి వాదన. కొందరిని ఎస్సీలుగా విద్యార్హత సర్టిఫికేట్‌లలో నమోదు చేసివున్నారు. అయితే ఒక ఐదు సంవత్సరాలుగా గుర్తింపు విద్యాభ్యాసం సమయంలో శంబన్‌లు ఎస్సీల క్రిందకు రాని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీరి అందోళనకు సరైన కారణమైతే ఉంది. దాదాపు 57సంవత్సరాల క్రితం శంబన్‌లను ఎస్సీలుగా గుర్తించటం జరిగితే ఇప్పుడు కాదనటం ఎంతవరకు సమంజసం. గతంలో వీరికి సర్టిఫికేట్లు కూడా ఇచ్చే విధానం ఉండేది. ప్రస్తుతం అది కూడా లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో గల ఎస్సీ మంత్రులు, అధికారులు తమపై కక్షసాధింపుతో శంబన్‌లను ఎస్సీలుగా గుర్తించకుండా నానా ఇక్కట్లు పెడుతున్నారన్నది వీరి వాదన. సమావేశంలో మహిళలు భారీగా పాల్గొన్నారు.

కులంలోని పెద్దలు డి.రామయ్య, పి.పెంచలయ్య, డి.వెంకటరమణయ్య తదితరులు సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినతిపత్రం రూపంలో అందచేశారు.

# ఎరువులషాపులకు అనుమతి ఉండాలి

*- అగ్రికల్చరల్ ఇన్‌చార్జ్ ఏడీ గిరీష్*

రైతులకు ఎరువులు, విత్తనాలు అమ్మే షాపులకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందాల్సిన అవసరం ఉందని వ్యవసాయ ఇన్‌చార్జ్ ఏడి గిరీష్, బుచ్చిరెడ్డిపాలెంలో ఆయన 10వతేదీ విలేకరుల సమావేశంలో పాల్గొని చెప్పారు. ప్రభుత్వ అనుమతి పొందిన షాపులవారు రైతులకు మేలురకపు విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. దుకాణదారులు విత్తనాల ధరలకు అమ్మకుండాగా రాయితీలను సేకరించి నాణ్యతలను మొలకలు వచ్చేలే అమ్మాలని తెలిపారు. కొనుగోలుదారు రైతు కూడా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటపుడు తప్పనిసరిగా దుకాణదారు నుండి బిల్లులు తీసుకోవాలని అన్నారు. నాసిరకంగా వున్న విత్తనాలు, కల్తీఎరువులు విక్రయించినట్లు గుర్తిస్తే తక్షణం ఆ దుకాణదారుని మీద చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ప్రకటించారు.

రైతులు కూడా సంప్రదాయ సాగుపద్ధతి మొగ్గు చూపకుండా ప్రస్తుతం సాగులో వున్న నేలకుతగిన విధంగా సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తిని సాధించాలని పిలుపునిచ్చారు.

# విధులు నిర్వహిస్తూ కూడా ఒత్తిడులు భరిస్తున్నాం

*- మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ జిల్లా అధ్యక్షురాలు షీలా భాయస్*

సెలవుదినంలో ప్రభుత్వ వైద్యశాలల్లో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులపై నిర్లక్ష్యం చూపరాదంటూ ప్రభుత్వవర్గాలను నిలదీసింది మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ జిల్లా అధ్యక్షురాలు షీలా భాయస్. ప్రభుత్వ వైద్యశాలల్లో వున్న సిబ్బంది కొరతను పట్టించుకోకుండా ప్రతి చిన్న సంఘటనకు నర్సులనే బాధ్యులను చేయడం దారుణమని ఆమె అన్నారు.

ఇటీవలకాలంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, మరికొందరు వైద్యాధికారులు బాలాయపల్లి, వేజర్ల, పొదలకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులపై వాస్తవాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్సులను వ్యక్తిగత, ఉద్యోగ భద్రతలు కల్పించాలని, వారు స్వేచ్ఛగా విధులు నిర్వహించేలా నర్సుల చట్టాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో నిబద్ధతతో ఉంటూ కూడా వైద్యాధికారుల అనవసర ఆగ్రహాలకు గురౌతున్నామని ఆక్రోశం వెలిబుచ్చారు. ఎక్కడోచిన్న పొరపాట్లకు, వైద్యశాలల్లో తగినంత మంది స్టాఫ్‌నర్సులు లేకున్నారు. ప్రస్తుతం వున్నవారిపై అధిక బాధ్యత పడుతుందన్నారు. అంత ఒడదుడుకుల సేవలు అందిస్తూ కూడా అధికారుల వివక్షకు గురికావటం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ప్రభుత్వపరంగా అవసరమైన స్టాఫ్ నర్సులను నియమించాలని ఆమె కోరారు.

# అధికారుల నిర్లక్ష్యవైఖరి

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని గుమ్మళదిబ్బ దగ్గర ఉన్న ఐలట్ డ్రైనేజ్ కాలువ (తెలుగు గంగ దక్షిణ కాలువ) క్రింద 1500ఎకరాలు మెట్టభూమి సాగు జరుగుతూ ఉండేది. దానికి ఇప్పుడు ఈ కాలువ కరకట్టలు పూడికతో నిండి నిరుపయోగంగా ఉంది. సోమశిల డ్యాం కట్టినప్పటి నుండి నీరు పారుతున్న ఈ కాలువ ఇప్పుడు నిరుపయోగంగా మారింది. కొన్ని సంవత్సరాల నుండి కరకట్టు చెట్లు, ఇసుక, పూడికతో ఈ కాలువలో నీరు నిలిచిపోవడంతో దీనిపై ఆధారపడ్డ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు అర్జీలు పెట్టుకున్నా అవి బుట్టదాఖలయ్యాయి. కాలువలోని పూడిక తొలగిస్తే 1500మంది రైతు కుటుంబాలకు బాగుపడతాయి. దీనికి లక్షరూపాయల ఖర్చు అవుతుందని అంచనా. ఈ సమస్యను డి.ఇ దగ్గరకు తీసుకెళ్లగా ఆయన దీనికి 30,000 గ్రాంటు ఉంది, ఈ గ్రాంటును పనిచేస్తే ఏ కాంట్రాక్టరు ముందుకు రావటంలేదని సమాధానం చెప్పుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రాంటును పెంచితే రైతులకు మేలు చేసినవారవుతారు.

# ప్రమ్మెలో కళ్యాణోత్సవం

చిల్లకూరు మండలంలోని 'ప్రమ్మె'లో కామాక్షి సమేత మార్కండేశ్వరస్వామి కళ్యాణం మహోత్సవం వైభవంగా భక్తులను కన్నులపండువగా కళ్యాణం జరిగింది. 10వ తేదీ కళ్యాణం నిమిత్తంగా అన్నదానంతో పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రివరకూ జరిగిన ప్రత్యేకపూజలు భక్తులను అలరించాయి. భక్తుల కోలాటాలు పలువురి మన్ననలు పొందాయి, వేదిక నుంచి ప్రాంగణం మార్మోగింది.

# గంగమ్మకు పొంగళ్లు

యాదవ కులస్థుల దేవత గంగమ్మకు పొంగళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 10వతేదీ మండల కేంద్రమైన బుచ్చిలో గొల్లవారి పొంగళ్ల కార్యక్రమం ప్రారంభించారు. వివిధ పుష్పాలతో అందంగా అలంకరించిన గంగమ్మతల్లికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు నైవేద్యం పంపిణీ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు హాజరై మొక్కులు చెల్లించి ఘనంగా గంగమ్మ పొంగళ్ల ఉత్సవం నిర్వహించారు.

# అంకమ్మ కొలుపు

వెంకటగిరి పట్టణంలోని గొల్లపాలెంలో వెలసివున్న అంకమ్మ గ్రామదేవతకు 10వతేదీ భక్తులు వైభవంగా కొలుపు ఉత్సవం నిర్వహించారు. పూలతో అద్భుతంగా అలంకరించిన అంకమ్మ దేవతకు భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు కట్టిన భక్తులు చెల్లించుకొన్నారు. ఉత్సవానంతరం నైవేద్యం భక్తులందరికీ పంచారు.

# సంతోషంతో ఎడగారు రైతు

సూళ్లూరుపేట నియోజకవర్గ రైతులు తమ ఎడగారు పంటలకు నీరు అందుతుండటంతో సంతోషంతో పనులు ప్రారంభించి వ్యవసాయపనులు ముమ్మరం చేశారు.

నైరుతి రుతుపవనాలకై ఆశగా ఆకాశంవైపు చూస్తున్న రైతు మొరవిన్నట్లుగా ఇప్పుడిప్పుడే కరుణిస్తున్నాయి మేఘాలు. వీరి సంగతి ఇలా ఉంటే తెలుగుగంగ కాలువ నీరు కాలువలకు చేరుతుంది. ఈ నీరు పెళ్లకూరు మండలం మీదుగా నాయుడుపేట, చిట్టమూరుకు చేరే వీరి బ్రాంచ్ కాలువకు చేరుకున్నాయి. వారం రోజులక్రితం వదిలిన నీరు జూన్ మొదటివారం కాలువలో చేరుకుంటూ వచ్చినట్టైతే ఈసారి రైతులు అనుకొనేదానికి అవధులు లేకుండా ఉంది. దీనికి తోడు నైరుతి రుతుపవనాల వల్ల కూడా నీరు అందుతుందని ఇక ఎడగారు పంటకు నీటి ఎద్దడి ఉండదని స్పష్టం చేస్తున్నారు. గుంగనీటితో నార్లు పోసుకొని నేరుగా మొదలుపెట్టి వర్షాలతో పూర్తి చేసుకోవచ్చనుకుంటున్నారు ఈ ప్రాంత రైతాంగం.

# శ్రీ సుమతీనాథ్ విగ్రహ ప్రతిష్ఠాపన


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శాంతిలాల్ జైన్, మత గురువులు

శ్రీ జైన్ శ్వేతాంబరమూర్తి పూజక్ సంఘ్ నెల్లూరుశాఖ ఆధ్వర్యంలో జైన్ తీర్థంకర్ భగవాన్ శ్రీ సుమతీనాథ్ విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు జైన్ మతాచార్యులు శ్రీమద్ విజయరాజయశ్ సూరీశ్వర్‌జీ మహరాజ్ తెలిపారు. బుధవారం నెల్లూరు మండపాలవీధిలోని జైన మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి మొదలైన ఈ కార్యక్రమాలు 23వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రతిరోజు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 17వ తేదీ భగవాన్ శ్రీ సుమతీనాథ్ తీర్థంకుని 5మహాపూజలు నిర్వహిస్తామన్నారు. 21వ తేదీన నగరంలో భారీ ప్రదర్శన వుంటుంది. రాజస్థాన్ నుండి జైనమత గురువులు వస్తున్నారు. రాజస్థాన్‌తో పాటు వివిధ రాష్ట్రాల మేళాలు, ఏనుగులు, గుర్రపురథాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఈ ఊరేగింపు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 22వతేదీన తీర్థంకర భగవంతుడు శ్రీ సుమతీనాథ్ ప్రాణప్రతిష్ఠ జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హెలికాప్టర్‌తో మూడుసార్లు దేవస్థానంపై పూలు, ముత్యాలు, అక్షింతలు కురిపించడం జరుగుతుందన్నారు. దేశ నలుమూలల నుండి వేలాదిమంది జైనులు ఈ కార్యక్రమానికి విచ్చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు శాంతిలాల్ జైన్, కోశాధికారి రాజేంద్రకుమార్, బాబూలాల్‌జీలు కూడా పాల్గొన్నారు.

- పోలీసు వాహనాలకు ప్రమాదం

# కానిస్టేబుల్ దుర్మరణం

బుధవారం ఆత్మకూరు సమీపంలో ముంబై రహదారి మీద రెండు పోలీసు వాహనాలు ఢీకొన్న దుర్ఘటనలో కడపజిల్లా రాయచోటికి చెందిన ఏ.ఆర్ పోలీస్ జీపు డ్రైవర్ కిరణ్(30) మరణించగా మరో 5మంది గాయపడ్డారు. ప్రమాదానికి గురైన రెండు వాహనాలలో పోలీసులే వున్నారు. ఉదయగిరికి చెందిన ఎన్నికల రూట్ సిబ్బంది పోలింగ్ ముగిసాక ఈవిఎంలను నెల్లూరులోని ప్రియదర్శిని కాలేజీకి చేర్చి పక్కరోజు ఉదయాన్నే తిరిగి నెల్లూరుకు బయల్దేరారు. అలాగే 15వ తేదీ ఒంగోలులో జరిగే ఓట్ల లెక్కింపు బందోబస్తు కోసం కడపజిల్లా రాయచోటి నుండి పోలీసులు వస్తున్నారు. ఉదయగిరి రూట్ సిబ్బంది వస్తున్న టాటా మ్యాజిక్‌వ్యాన్‌ను రాయచోటి పోలీసుజీపు ఢీకొట్టింది. రెండు వాహనాలలో గాయపడ్డ పోలీసులు శైలేంద్రకుమార్, దిలీప్ విశ్వాస్, సంజీవ్‌కుమార్, ఎం.శ్రీనివాస్, మహేంద్ర యాదవ్‌లను 108అంబులెన్స్‌లో మొదట ఆత్మకూరు ఆసుపత్రులలో చేర్చి తర్వాత నెల్లూరుకు తరలించారు. రాయచోటి జీపు డ్రైవర్ కిరణ్ మార్గం మధ్యలోనే మరణించారు. ఆత్మకూరు డిఎస్పీ రాజామహేంద్రనాయక్, ఎస్సై ఆంజనేయరెడ్డి

- హామీలు గాలికి

# వడ్డీలేని రుణ పథకం వట్టిదే

రాష్ట్ర మహిళల కళ్లల్లో వెలుగులు చూసేందుకు వడ్డీలేని రుణం. మీ అందరి జీవితాలు మారిపోతాయి అన్నారు సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి. 2012 నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్రమహిళలకు నల్లారి కానుక. రాష్ట్రంలో ఎన్ని నదులున్నాయో అన్ని నదుల్లో ఆయన వాగ్దానం కలిసిపోయింది. వడ్డీలేని రుణాలు మంజూరు కాలేదంటున్నారు పొదుపు మహిళలు. పాపం వారికి తెలియని విషయం ఏమిటంటే అసలు ఆ రుణాలు ఎవరికివ్వాలనే మార్గదర్శక సూత్రాలు కూడా ఇప్పటి వరకూ జారీకాలేదన్న సంగతి. ఒక్కొక్క సంఘంలో 10 నుంచి 15మంది సభ్యులు. అలాంటి స్వయం సహాయక సంఘాలు ఒక్క నెల్లూరు జిల్లాలోనే 35వేలున్నాయని అంచనా. ప్రభుత్వపరంగా 12 నుండి 13శాతం వడ్డీకి బ్యాంకులు రుణాలిస్తున్నాయి. ఆ తర్వాత దివంగతనేత వైయస్ రాజశేఖరరెడ్డి పావలా రుణం మంజూరుచేశారు. అంటే 2శాతం అన్నమాట. 2శాతం వడ్డీకట్టలేక నా రాష్ట్ర మహిళలు భారంతో కృంగిపోతున్నారని తలచిన నల్లారి వడ్డీరహిత రుణాలందిస్తానని 2011 డిసెంబర్‌లో బహిరంగ ప్రకటనైతే చేశారు. ఆరునెలలు దాటింది అసలు ఈ పథకం అమలవు తుందా? అనే సందేహం పొదుపు మహిళల్లో ఏర్పడింది. రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన సంఘటనలకే వడ్డీలేని రుణం అనే స్లోగన్‌ను ఇస్తున్నారు అధికారులు. ఇటీవల జరిగిన ప్రజాపథం కార్యక్రమంలో జిల్లాలో కొన్ని ప్రాంతాలలో పొదుపు మహిళలు మాసంగతేమిటంటూ వడ్డీలేని రుణాలపై అధికారులను అడ్డుకున్నారు. నిరసన వ్యక్తంచేశారు. అయినా ఏమీ జరగలేదు. హామీ నెరవేరకుండానే నల్లారి సిఎం కుర్చీ నుంచి వైదొలగనున్నాడనేది కూడా జనవాక్యం.

## కాలధర్మం

### చల్లా మల్లారెడ్డి



ముత్తుకూరు మండలం ఈదలవారిపాళెం గ్రామ వాసి, ఆ ఊరిలో అందరికీ పెద్దమనిషిగా మన్ననలు పొందిన వ్యక్తి చల్లా మల్లారెడ్డి(86) ఈనెల 8వతేదీన అనారోగ్యంతో కన్నుమూసారు. గత కొంతకాలంగా తీవ్ర అస్వస్థతతో ఆయన నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.

- వైద్యసిబ్బంది నిర్లక్ష్యం

# బలైన నిండుప్రాణం

వైద్యుల నిర్లక్ష్యం, వైద్యసిబ్బంది అలక్ష్యం వెరసి సామాన్యుని మరణం. ఇదీ నేటి ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు. సూళ్లూరుపేటలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో దిండు శేఖర్ అనే వ్యక్తికి సకాలంలో వైద్యం అందక మరణించాడు. రోడ్డు ప్రమాద బాధితుడిగా ఆసుపత్రికి శేఖర్‌ను తీసుకొని వచ్చారు. కాల్‌డ్యూటీ వైద్యుడు డా॥గోపీకృష్ణ నర్సులు విల్మారాణి, జె.శ్యామలలు అందుబాటులోలేరు. ఆలస్యంగా వచ్చారు. అప్పటికే శేఖర్ ప్రాణాలొదిలాడు. అలస్యం విలువ ఓ నిండుప్రాణం. ఈ సంఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥మాశిలామణి ఏమంటున్నారంటే.... ఆసుపత్రి లోని వైద్యుడు, నర్సుల అలక్ష్యం వల్లనే దిండు శేఖర్ మృతి చెందటం వాస్తవం. విధుల్లో వుండాల్సిన నర్సు ముందుగానే ఇంటికి వెళ్లింది. విధులకు రావలసిన నర్స్ ఆలస్యంగా వచ్చింది. ఈ సమయంలో శేఖర్ ప్రాణంపోయింది. డా॥గోపీకృష్ణ సకాలంలో వచ్చివుంటే శేఖర్ ప్రాణం పోయివుండేదికాదు. సూళ్లూరుపేట ఆసుపత్రి భ్రష్టు పట్టిపోయింది. 16లక్షల రూపాయలు మందులకు, 5లక్షల రూపాయలు ఆసుపత్రి నిర్వహణకు విడుదల చేస్తున్నాం. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అందించే బ్రెడ్, పాలు, పండ్లు నాశిరకంగా వున్నాయి. డా॥గోపీకృష్ణకు ప్రైవేట్ నర్సింగ్‌హోమ్, స్కానింగ్‌లున్నాయని ఆరోపణలున్నాయి. దర్యాప్తు కొనసాగించి, ఉన్నతాధికారులకు సమగ్రనివేదికను అందజేస్తాం. డాక్టర్లు, నర్సుల అలక్ష్యం సామాన్యమానవుని ప్రాణాలు తీస్తున్నాయి. ఈ రకంగా జరుగకుండా తీవ్రచర్యలు తీసుకుంటామన్నారు డా॥మాశిలామణి.

# ప్రమాదం... విషాదం

గురువారం తెల్లవారుజామున నెల్లూరు నగర సమీపంలోని జాతీయ రహదారి మీద జరిగిన రెండు వేరువేరు ప్రమాదాలలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. సుందరయ్యకాలనీ వద్ద హైవే మీద నుండి నగరంలోకి ప్రవేశిస్తున్న కారును ప్రైవేటు బస్సు ఢీకొన్న సంఘటనలో నెల్లూరు ఫత్తేఖాన్‌పేటకు చెందిన 'వెన్నెల' హాస్పిటల్ డాక్టర్ శ్యాంసుందర్‌తో పాటు మరో మహిళ కూడా మృతి చెందింది. అలాగే కనుపర్తిపాడు జంక్షన్ వద్ద గుంటూరుజిల్లా సత్తెనపల్లి నుండి వస్తున్న కారు ఆగివున్న లారీని ఢీకొనడంతో కారులో వున్న నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. ఒక యువతి మాత్రం ప్రాణాలతో బయటపడింది. సత్తెనపల్లి నుండి వీరు తిరుమలకు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

- నూతన విద్యాసంవత్సరం

# పక్షవాతంతో ప్రారంభం




పాఠశాలలు ప్రారంభమయ్యాయి. వలసపోయిన పక్షులు తిరిగి గూళ్లకు చేరుతున్నట్లు పిల్లలు బడుల్లోకి వస్తున్నారు. ఇదీ పట్ల ఆసక్తిని కలిగించేలా ప్రభుత్వం సకాలంలో పాఠ్యపుస్తకాలు, సమదుస్తులు అందిస్తే బాగుండేది. ఎప్పుడూ ప్రభుత్వం ఆ పని చెయ్యదు. ప్రకటనలలో మాత్రమే అది తన చిత్తశుద్ధిని చాటుకుంటుంది. వాస్తవంలో మాత్రం అందుకు విరుద్ధంగా వుంటుంది. 50రోజుల వేసవిసెలవుల్లో ఆ దిశగా చర్యలు తీసుకొని వుంటే పాఠశాలలు నూతన విద్యాసంవత్సరంలోకి అడుగుపెట్టే తొలిదినాల్లోనే అవి అందుబాటులోకి వచ్చేవి. కాని ఎప్పటిలాగానే ఏదో ఒక కారణంతో అవి సిద్ధంకావు. పాఠశాలలు తెరిచిన అర్నెల్లకిగాని అవి విద్యార్థుల కందవు. పాఠ్యపుస్తకాలు లేకుండానే ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలి. ఇదెలా సాధ్యమన్న విషయం ప్రభువులకే అర్థంకావాలి. ఏ ఏటికాయేడు ఈ తంతు జరుగుతుండేదే. గత సంవత్సరం ప్రవేశపెట్టిన సమదుస్తులు విద్యార్థులలో కొంత ఉత్సాహాన్ని నింపాయి. కాని ఈ సంవత్సరం వాటిని తయారు చెయ్యడంలో రకరకాల మార్పులు చోటుచేసుకోవడంతో ఇంతవరకు వాటి జాడలేదు. అవి కుట్టించడం విద్యాకమిటీలకు అప్పగించడం జరిగింది. కాని కుట్టు కూలీ రూ॥40/-గా నిర్ణయించడంతో ఎవ్వరూ వాటిని కుట్టడానికి అంత ఆసక్తి చూపడంలేదు. ఆ సమస్య ఒక కొలిక్కి వచ్చి అవి ఎప్పుడు తయారవుతాయో ఏమో! ఇక 6,7 తరగతులకు చెందిన పాఠ్యపుస్తకాలు కొత్తవి తయారుచేస్తున్నట్లు తెలిసింది. అవి ఇంకా ముద్రణలోనే వున్నాయట. ఎప్పుడు అవి బడులకు చేరుతాయో చెప్పలేని పరిస్థితి. ఈ తీరుగా నడుస్తున్న పాఠశాలల్లో ఉపాధ్యాయులకు బదిలీలు కూడా సెలవుల్లో చేపట్టకుండా విద్యాసంవత్సరం మొదటి రెండునెలల్లో జరుప తలపెట్టడం కూడా పిల్లల విద్యార్జనకు మరో అడ్డంకి. ఇలా ఎప్పుడూ ప్రభుత్వం తన చేతలతోనే విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోంది. కాని మాటల్లో మాత్రం ప్రభుత్వ పాఠశాలలను ఉద్ధరిస్తున్నట్లు ప్రకటిస్తుంది ఏంచేద్దాం!

- పండించిన వారికే కాదు తినే వారికీ...

# చేదునే మిగిల్చిన మామిడి

జంతువులలో సింహంలాగా ఫలాలలో మామిడి మహారాజు. మామిడి పండ్లలో కూడా బంగినపల్లి మామిడిపండు సినీతారలలో ఐశ్వర్యాయ్‌లాంటిది. బంగినపల్లి మామిడిపండును ఇష్టపడని వారుండరు. వేసవికాలం విశేషాలలో ప్రధానంగా ఈ పండుదే అగ్రభాగం. అటువంటి బంగినపల్లి మామిడిపండు ఇప్పుడు ఎంతో ప్రియమైపోయింది. ఒకప్పుడు డజను అరవైరూపాయిలుండేవి కాస్త నేడు మూడొందలు పలుకుతున్నాయి. కారణం దిగుబడి లేకపోవడం, చెట్లు పూతకొచ్చే డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి మాసాలలో వాతావరణం అనుకూలించక పోవడం. ఈ యేడు ముప్పైశాతం వరకు దిగుబడి తగ్గిపోయింది. ఎండలు మండడంతో పూత నిలవలేదు. అందువల్ల మామిడి తోటలపై ఆధారపడ్డ రైతులు నష్టపోయారు. కౌలుకు తీసుకున్న వారికీ కష్టాలు తప్పలేదు. సామాన్యంగా మే నెలాఖరు, జూన్ నెలల్లో మామిడిపండ్లు మార్కెట్లోకి విరివిగా వచ్చి వాటి ధర తగ్గాలి. కాని ఈ యేడు అలా జరగలేదు. కిలో 40 లేదా 50

మీరు కొనే బంగారం స్వచ్ఛత, తరుగు గమనించారా!
మార్కెట్‌లో వేరెవ్వరూ ఇవ్వలేని తరుగు.
We sell only 100% BIS
అప్పుడు... ఇప్పుడు... ఎల్లప్పుడు...
BIS 916 హాల్‌మార్క్ ఆభరణాలు
మాత్రమే అమ్మే ఏకైక సంస్థ!

| స్వర్ణాభరణం | స్వచ్ఛత | తరుగు (VA) |
| --- | --- | --- |
| ప్లైన్ వల్లభూసలు, బ్రాసెలెట్స్ | BIS 916 హాల్‌మార్క్ | 5% నుండి 12% వరకు |
| డైరెక్ట్ గాజులు (సాదా), బొంబాయి, కలకత్తా మేక్ | BIS 916 హాల్‌మార్క్ | 5% నుండి 12% వరకు |

CMR SHOPPING MALL NELLORE
CMR EXCLUSIVE Silks
సీవర్స్ మరియు ప్రముఖ కంపెనీల డైరెక్ట్ ఆఫర్
FLAT 50% OFF
LENIN CLUB
ARAVIND
WALKER JEANS
క్యాజువల్ షర్ట్స్, డ్రెస్ మెటీరియల్స్, చుడీదార్స్, టాప్స్, జైపూర్ ఫ్యాన్సీ వర్క్‌శారీస్
షర్ట్స్ పై ఫ్లాట్ 20%
స్కూల్ యూనిఫామ్స్ మిల్లు ధరలకే

PDF Compressor Free Version





# కేవలం క్లాస్‌రూం టీచింగ్ ద్వారా సాధించిన ర్యాంకులు
# కొన్న ర్యాంకులు కావు
# నారాయణ నిజ విజయాలు
## AIEEE-2012 RESULTS

All India Rank 1st — B.Arch — open category



Inampudi Chaitanya
H.T.No.20225923

| Ranks B.Tech+B.Arch | All India Open Cat | State Open Cat |
|---|---|---|
| <10 | 5 | 28 |
| <100 | 40 | 193 |
| <1000 | 299 | 1306 |
| <2000 | 530 | 2407 |
| <5000 | 1084 | 5220 |

AIEEE ర్యాంకింగ్ విశ్లేషణ మీకు తెలుసా? నారాయణ విశ్లేషణ గమనించండి

| | | B.Arch | | | | B.Tech | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Open | | All Cat | | Open | | All Cat | |
| RANGE | AREA | AIR | STATE | AIR | STATE | AIR | STATE | AIR | STATE |
| BELOW-10 | INDIA | 4 | 11 | 15 | 27 | 1 | 17 | 7 | 71 |
| | AP STUDENTS | 3 | 4+2 | 13 | 44 | | 5 | 5 | 34 |
| BELOW-100 | INDIA | 29 | 74 | 106 | 192 | 11 | 119 | 72 | 431 |
| | AP STUDENTS | 27 | 42 | 98 | 294 | 9 | 40 | 59 | 211 |

All India Rank 2 — B.Tech — open category



Anant Gupta
H.T.No.21905624

స్టేట్ ఓపెన్ కేటగిరీ 10 లోపు 9 ర్యాంకులు నారాయణవే

1 B.Arch — Inampudi Chaitanya H.T.No.20225923
2nd B.Arch — Sasibhushan Bharadwaj H.T.No.20433793
3rd B.Arch — Rajiv Reddy H.T.No.20432521
4th B.Tech — Sri Krishna H.T.No.20435367
5th B.Tech — G. Asish H.T.No.90107280
8th B.Tech — P. Saideep Reddy H.T.No.20432602
8th B.Arch — J. Akhil H.T.No.20434681
9th B.Tech — Dheeraj Reddy H.T.No.20432214
10th B.Tech — Naga Rajitha H.T.No.20434185

ఆలిండియా అన్ని కేటగిరీల్లో 10 లోపు 22 ర్యాంకులు నారాయణవే

1 B.Arch Inampudi Chaitanya · 1 B.Tech V. Kiran · 1 B.Arch Inampudi Chaitanya · 2 B.Tech Anant Gupta · 2 B.Arch V. Kiran · 2 B.Tech Anant Gupta · 2 B.Arch B. Akhil Naik · 2 B.Arch R.Saibhusanbaradwaj · 3 B.Arch R.Saibhusanbaradwaj · 3 B.Arch Rajiv Reddi · 4 B.Arch Rajiv Reddy · 4 B.Arch P. Nisha

5 B.Arch Sathwick Pola · 7 B.Tech Banavath Akhil Naik · 8 B.Arch Vikram Bengani · 9 B.Tech Gaddam Ravi Teja · 9 B.Arch V. Sumanth · 10 B.Arch Vikram Bengani · 10 B.Tech Mahesh Kumar · 10 B.Tech P. Sirayan · 10 B.Arch M. Geetha · 10 B.Arch J. Akhil

AIEEE-2012 నారాయణ సెలక్షన్స్ STATE ALL CAT. B.Tech + B.Arch
AIEEE వారు ప్రకటించిన ర్యాంకుల సంఖ్య
10 లోపు 109 ర్యాంకులు
100 లోపు 695 ర్యాంకులు

నారాయణ మొత్తం సెలక్షన్స్ (B.Tech + B.Arch) **43009**

**IIT/AIEEE Long Term Campuses**
Hyderabad : Madhapur, Ph : 9912343515/4412
Almasguda, Saroor Nagar : 9912343774/6849
Kukatpally : Ph : 9912343609
Dilsukhnagar : 9912343497/3774
Narayanaguda : 9912343884
Vijayawada : 9912342436, 9912389333
Vijayawada Day : Ph : 08662477183
Nellore : 9912343814/0861-331118, 9912322216
Visakhapatnam : 9912343515/2458/4412

**IIT/AIEEE LT Classes Commence from 21-06-2012**

**NEET CO SPARK Campuses**
Hyderabad. Madhapur : 9966390888, 9912343312
Nellore : 9912343810/813
Vijayawada : 9912343567/3616
Guntur : 9912343290/0863-2220699/799
Kakinada : 9912343873/9247862490
Kurnool : 9912343762
Tirupathi : 9912343031/3027

# NARAYANA
## EDUCATIONAL INSTITUTIONS
THE NARAYANA GROUP

# కదంబం

## పయనఛాయ

ర్యాలి ప్రసాద్,
కాకినాడ. 94946 53425.

మొదలుపెట్టిన ఏదారిలోనో పయనిస్తాం
ఏవో బంధాలను పెనవేసుకుంటాం
అలసి అలసి ముందుకెళ్ళిపోతాం
వెనక్కి చూసినపుడు
ఎవరూ లేని తనానికి కొంచెం ఉబ్బుంది
కొంచెం సిగ్గు పడతాం
కొంత అసహ్యతతో
ఒంటరిగా ఆగిపోతాం

మనతో ఎవరో వస్తారని
ఎదురుచూస్తూ ఆగిపోలేం
కాలం చక్రంతిప్పుతూ సాగిపోతుంది
ఐనా
ఏదో అవిస్మరణీయంగా
మాన్యద్రుక్కులతో ఎదురుచూస్తుంటాం.
నెమ్మదిగా నీడ పరుచుకుంటుంది
మన నీడ మీద మనమే
ప్రయాణాలో ఆశ్రయించుకుని ఉంటే
నీడలు వాడిపోవు, ఎండిపోవు, చీకిపోవు
సంపూర్ణ చీకటిలోకి ఒంటిపోవై

పయనాన్ని ప్రేమిస్తూ పోతామా!
పిడాలేవో చిన్నమార్గాలు చూపుతై
నెయితురులో వాతం చేయగలంగాది
నీడల్ని సృష్టించలేను గదా!
ఐనా
ఆఖరికి నీడ కూడా
సమాధిలో చేరి విశ్రాంతి తీసుకుంటుంది.

# వైయస్సార్ విజయోత్సవసభలో కాంగ్రెస్ నేతలకు సన్మానం

వెన్నువదలని ప్రైవేట్ విక్రమార్కుడు తెల్లవారుజామున [illegible] కాంక్షల్లాలు [illegible] వెంకటరమణ [illegible] [illegible]

## భేతాళకథ

గోవర్ధన్‌రెడ్డి, గట్టు రామచంద్రరావు వంటి వైయస్సార్ కాంగ్రెస్ నాయకులంతా ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన వారంటే... [illegible]

[illegible]

# గల్పిక

## ఉత్తమ కవితాసంపుటి "ట్రంకుపెట్టె"

పెన్నా రచయితల సంఘం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ కవితాసంపుటిగా "ట్రంకుపెట్టె" ఎంపికైనట్లు పెరవం స్వచ్ఛంద సంస్థ బాధ్యులు [illegible] తెలిపారు. [illegible] కవి [illegible] రత్నం రచించిన కవితల సంపుటి "ట్రంకుపెట్టె" అని [illegible] సాహిత్యసభలో [illegible] నగదుతో సత్కరించనున్నట్లు తెలిపారు.

## విద్యా పక్షోత్సవాలు

నెల్లూరుజిల్లాలో విద్యాసంవత్సరం సందర్భంగా పాఠశాలలకు నూతన విద్యాసంవత్సరం ఈనెల 14న ప్రారంభమైంది. [illegible] ప్రభుత్వం [illegible] ఈ నెల 18 నుండి జూలై 2 దాకా జరుపుతున్నట్లు ప్రకటించింది.

ఈ ఉత్సవాల్లో [illegible] పాఠశాలల [illegible] తల్లిదండ్రులు, స్వచ్ఛందసంస్థలు, అంగన్‌వాడీవర్కర్లు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని విద్యాశాఖకోరుతోంది. [illegible] విద్యార్థులుగా మారుతారు. [illegible] పెట్టుబడి [illegible] మొక్కై [illegible] ఒక్కొక్కరి వలె [illegible] కల్పించాలి [illegible]

# గూడూరు వార్తలు

## తాగునీటికి తహతహ

**అవస్థలు పడుతున్న ఎస్సీ కాలనీ మహిళలు**

గూడూరు మండలం దీవిపాళెం పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నెలరోజులుగా తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. అక్కడ వీరా వేసవిలో గుక్కెడునీళ్ళు దొరకడం గగనంగా మారింది. తాగునీటికోసం నిత్యం గూడూరు-తిరుపతి రైల్వే మార్గంలోని పట్టాలు దాటి మూడు కిలోమీటరు దూరంలోని సిరామిక్ కళాశాల, పుష్పభారతినగర్ జానకీరాంపేట ప్రాంతంలోని వాటర్‌ట్యాంక్ వద్దకెళ్ళాల్సివస్తుంది. మరో ప్రక్క సైకిళ్ళు, రిక్షాలు, ఆటోలను అద్దెకు తీసుకొని ఎండల్లో [illegible] నీటిని తెచ్చుకుంటున్నారు. అదివరకు కాలనీలో తాగునీటి పథకం సక్రమంగా లేకపోవడంతో పాటు, విద్యుత్ అంతరాయంతో కొళాయిల్లో తాగునీరందక [illegible] వస్తుంది. [illegible] ఉన్న అధికారులు [illegible] సక్రమంగా నీరు అందటంలేదని, ఈ విషయాన్ని పలుమార్లు మండలంలోని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## పట్టాలు పంపిణీలో అన్యాయం

**- మాతమ్మలు**

తమ సమస్యల పరిష్కారం కోసం మాతమ్మలు చేస్తున్న దీక్షలు 10వ రోజు కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మాతమ్మలకు పంపిణీ చేసిన భూములకు సంబంధించి పట్టాలను కొందరు రెవెన్యూ అధికారులు వెనక్కి తీసుకొని వారికి అన్యాయం చేసారని వాపోయారు. న్యాయం జరిగేదాకా పోరాటమని వారు స్పష్టం చేశారు. అధికారులు స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని కోరారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించాలి

ఒకటినుండి పదవ తరగతివరకు [illegible] ప్రస్తుతం ప్రభుత్వం రూపొందించిన సమగ్ర నూతన మూల్యాంకనం ద్వారా విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించాలని రాజీవ్ విద్యామిషన్ రాష్ట్ర పరిశీలకుడు ఎం.వి.సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. 9వ తేదీ ఆయన చిల్లకూరు మండలం [illegible] గూడూరు, సైదాపురం, మనుబోలు, చిల్లకూరు, కోట, వాకాడు మండలాల ప్రాథమికోన్నత పాఠశాలల బాషా పండితులకు [illegible] శిక్షణాతరగతులను సందర్శించి ప్రసంగించారు. విద్యార్థుల మనోభావాలు తెలుసుకొని వారికి సరళమైన రీతిలో విద్యాబోధన అందించాల్సిన గురుతరబాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. 6, 7తరగతులకు సంబంధించి పుస్తకాల సిలబస్ మారినందున ప్రస్తుతం నూతన సమగ్ర మూల్యాంకనం ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యాబోధన జరగాలని, సుశిక్షితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నందున [illegible] తమ పాఠశాలలను [illegible] విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి.లు [illegible] వెంకటేశ్వరరావు, అప్పలనాయుడు, సూర్యారావు, చంద్రమోహన్, శ్రీనివాసులు, రవికుమార్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి పుష్పయాగం

గూడూరు రాజావీధిలోని వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 9వ తేదీ ఏకాంతసేవతో వైభవంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఉదయం లక్ష తులసీపూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి 1[illegible] పుష్పాలతో పుష్పయాగం చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భారీ అన్నదానం జరిగింది. రాత్రికి ద్వాదశారాధనం, స్వామివారికి ఏకాంతసేవ నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. స్వామివారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మెన్ శ్రీకంటి [illegible] అలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### మేషం



అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

ధనవ్యవహారాల్లో పాల్గొంటారు. విదేశ ప్రయాణాలు అధారు కాగలవు. స్త్రీలకు లాభాదేవీల సౌకర్యం కాగలవు. అందరికీ ఆకట్టుకొనే సామర్థ్యం ఉంటుంది. వ్యాపారవృద్ధికి మీరు చేసిన కృషి ఫలిస్తుంది. వృత్తివ్యాపారాలలో అనాదరము లాభం ఉంది. గృహోపకరణాలకు అదనంగా ఖర్చులు పెరుగుతాయి. సొంత పనులను జాగ్రత్తగా జరుపుకుంటారు.

### వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు

కుటుంబ వ్యవహారాలలో భిన్నాభిప్రాయాలు వల్ల ఒత్తిడి ఉంటుంది. శుభకార్య నిర్ణయాలు జరగటం, అదనపు ప్రయాణాలుంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా సాగుతాయి. వృత్తియందు మంచి అవకాశాలు, వ్యాపార రంగాలకు మెరుగైన అవకాశాలు, ఆదాయవృద్ధి ఉంటుంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు [illegible]. గృహోపకరణాలకు వైద్యానికి ఖర్చులు ఉంటాయి.

### మిథునం



మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొన్ని విషయాలపై బంధుమిత్రులతో ఒత్తిడులు ఏర్పడుతాయి. పెద్ద పెట్టుబడులు పెడతారు. కుటుంబసౌఖ్యము బాగుంటుంది. ఖర్చులు ఎక్కువ కాగలవు. వృత్తివ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. అర్థికవనరులు కొన్ని చేకూరినప్పటికీ ఏ పనులు, కార్యక్రమాలు నిదానంగా జరుగుతాయి. విద్యావ్యాపారాలకు ఆదాయం పెరుగుతుంది.

### కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష

వృత్తిలోని కొత్త పనులు, పెట్టుబడులుంటాయి. అంతటి శుభకార్య ప్రయత్నాలు ఫలించే అనుకూల సమాధానాలు పొందుతారు. ప్రభుత్వపరంగా రావలసిన అనుమతులు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుండి వృత్తివ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలు క్రయవిక్రయాలు నిర్వహించగలరు. కోర్టుకేసులలో కొంత కూడా కలుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.

### సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము

వృత్తివ్యాపారాలలో మంచి అవకాశాలుండి ఆదాయం పెరుగుతుంది. బంధువర్గంలో అనారోగ్య వార్తలు వింటారు. స్థిరనిర్ణయాలలో అనుకున్న పనులు నెరవేర వాటికి ముందుకు సాగుతారు. కొన్ని ముఖ్య విషయాలపై కుటుంబసభ్యుల మధ్య చర్చలుంటాయి. కొత్త కాంట్రాక్టులు, నిర్మాణ పనులతో [illegible] అలస్యం జరగవచ్చును. ఉద్యోగ నిర్వహణలో సమర్థతను చూపుతారు.

### కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

అదనపు ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలుంటాయి. ధనవ్యవహార కార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు యంత్రాల వల్ల గాయాలు తగులుతాయి. వ్యాపారవర్గాలకు మెల్లగా అవకాశాలు పెరిగి ఆదాయం పెరుగుతుంది. ఆత్మీయులకు, బంధువర్గంలోను అనారోగ్య బాధలుంటాయి. షేర్ల పెట్టుబడి రంగాలలో స్వల్ప లాభాలుంటాయి. పోటీపరీక్షలు బాగా వ్రాయగలరు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

## రాశి – మీ వాసి

తేది.15.06.2012 నుండి

తేది. 21.06.2012 వరకు.

ఈవారము మేషవృషభమిథునరాశులలో చంద్రుడు, వృషభములో గురుశుక్రకేతులు, మిథునంలో రవిబుధులు, సింహంలో కుజ, కన్యలో శని, వృశ్చికరాశిలో రాహువు సంచారము.

**పంచాంగము:**

**ముహూర్తములు :**

ముహూర్తములు లేవు.

**జ్యేష్ఠమాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 15 | శుక్ర | ఏకాదశి | పగ౹౹0.11.56ని |
| తేది. 16 | శని | ద్వాదశి | పగ౹౹0.01.47ని |
| తేది. 17 | ఆది | త్రయోదశి | సా౹౹గం3.47ని |
| తేది. 18 | సోమ | చతుర్దశి | సా౹౹గం5.47ని |
| తేది. 19 | మంగళ | అమావాస్య | రా౹౹గం7.26ని |

**ఆషాఢమాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 20 | బుధ | పాడ్యమి | రా౹౹గం8.46ని |
| తేది. 21 | గురు | విదియ | రా౹౹గం9.38ని |


### తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వస్తు వాహన గృహ మరమ్మత్తులు జరుగగలవు. ఆత్మీయులకు బంధువర్గానికి అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగులు వ్యాపారులకు ప్రభుత్వపరంగా ఇబ్బందులు రాగలవు. అర్థికపరంగా వృత్తివ్యాపారాలలో అవకాశాలు తగ్గి, ఆదాయం తగ్గుతుంది. [illegible] యం తృప్తికరంగా ఉండదు. గృహ అవసరాల ఖర్చులు, వైద్యఖర్చులు పెరగగలవు.


### వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఉద్యోగ ప్రయత్నాలు చేసే వారికి అవకాశాలు దొరుకుతాయి. ప్రభుత్వ అనుమతులు లభించవచ్చును. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వృత్తి వ్యాపారాలలో ఆదాయం సంతృప్తికరం. అర్థికాభివృద్ధి అవకాశాలు దొరుకుతాయి. బంధుమిత్రులు మీకు అవకాశాలిచ్చి ఆర్థికంగా తోడ్పడతారు. స్త్రీలకు లాభాదేవీలు భూరుకుతాగలవు.

### ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము

ఇష్టమైన ఆర్థిక లాభాదేవీలు చేపడతారు. కుటుంబ సభ్యులకు, బంధువర్గానికి అనారోగ్య బాధలుంటాయి. కోర్టుకేసులలో అనుకూలత ఉండదు. వ్యాపారవర్గాలకు, వృత్తిరంగాల వారికి ఆర్థిక అవకాశాలు చేజారిపోవచ్చును. ఈ రాశి వారికి ఆదాయం సామాన్యం. కుటుంబ అవసరాల ఖర్చులు, వైద్య ఖర్చులు పెరుగుతాయి. సహాయపడవలసినవారు ముఖం చాటుచేస్తారు.

### మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ముఖ్య విషయాలలో పెద్దల సలహాలు తీసుకొంటే మంచిది. ఉద్యోగులకు, అధికారులకు అదనపు బాధ్యతలుంటాయి. అయితే వాటి నిర్వహణ సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తివ్యాపారాలలో అవకాశాలు కల్పిస్తారు. ఆదాయం పెరుగుతుంది. క్రయవిక్రయాలలో కొందరి పాలు తగ్గించుకొనండి. రావలసిన బాకీలు రాబడి పడగలవు. పెట్టుబడి రంగాలలో ఆదాయముంటుంది.

### కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు

బంధుమిత్రులతో మంచి సంబంధాలు, కోర్టు వ్యవహారాలలో కొంత అనుకూలత ఉంటుంది. భూ, ఆస్తి సమస్యల పరిష్కారానికి వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు తొందర, కుటుంబ వ్యవహారాలలో కలిసివచ్చేయాలు తీసుకొంటారు. ఏదో ఒక విషయంలో పాల్గొని విమర్శలు ఎదుర్కొనవచ్చును. ఉద్యోగులకు అదనపు బాధ్యతలుంటాయి. నిర్మాణాలు సాఫీగా సాగిపోతాయి. పెట్టుబడులు, బాకీలు తీరుస్తారు.


### మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కుటుంబ వ్యవహారాలలో భిన్నాభిప్రాయాలు పొడసూపుతారు. భూముల, స్థలాల విక్రయాలు జరుపుతారు. దూరప్రయాణాలు నిర్ణయించగలరు. బంధువర్గానికి ఇబ్బందులు సహాయపడతారు. వృత్తివ్యాపారాలు, ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. అనుకోని అవసరాలకు కొద్దిగా ఋణాలిస్తారు. ఇబ్బంది కలుగును, ప్రభుత్వ అనుమతులు పొందగలుగుతారు.

## సర్కారీ బడంటేనే అలుసయిపోయింది



దేశం భవిష్యత్తు తరగతి గదుల్లో పురుడు పోసుకొని రూపుదిద్దుకుంటుంది. ఎందరికో చల్లని ఆశ్రయమిచ్చే బడులు తెరిచింది. జూన్ మొదటివారం దాకా పిల్లలు కొద్దిరోజుల తరగతులకు రారు. ఉంటోవారం ఆడుకుని, ఆటలాడుకుని ఇప్పటికే ఆడుకునేవారాన్ని ఉపయోగించుకుంటున్నారు. బడి పట్టించుకునే వారు మనుషులు పిల్లలు కూడా ఉన్నారు. సర్కారీ బడుల్లో చదువుకునే వారి సంఖ్య గణనీయంగానే తగ్గుతున్నారు. పాఠశాల విద్యాసంస్థల యాజమాన్యాల్లో కూడా తాజాగా వచ్చిన ప్రభుత్వ ఆదేశాలు... ప్రభుత్వ పాఠశాలలో ఇంకా ఏర్పాట్లు పూర్తిగా జరుగలేదు.


పాఠశాలల ప్రారంభం నాటి సౌకర్యాల కల్పన ఇంకా కొనసాగుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ పోయింది. అందుకు కారణంగా ఉపాధ్యాయులు నేరుగా నావెస్తున్నారు. ఎస్సీ కాలనీల్లో అమలు చేసే పథకం ఫలితాలు పిల్లలకు వర్తింపజేస్తున్నారా? ఆ విద్యార్థుల చదువు కూడా దృష్టిలో పెట్టుకొని పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేస్తున్నారు. అదే అంశంతో మాత్రంగానే జరిగింది.

ప్రారంభమవుతున్న విద్యాసంవత్సరంలో సర్కారీ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆధారం 18.13లక్షల పైన నాటు. కాగా ఇప్పటికి జిల్లాకి చేరనివి సుమారు లక్షల్లో మీ బయటున్నారు అధికారులు. గత విద్యాసంవత్సరంలో జూన్‌లో అందించాల్సిన ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను నవంబరు వరకూ ఇస్తూనే వున్నారు.

పాఠశాలల్లో ఏర్పాటు చేయాలనుకున్న ల్యాబ్‌లు, కేవలం ఏకలవ్య విద్యార్థులకే కాదు, ఎస్సీకాలనీల్లో ఉన్న చిన్న పిల్లలకు కూడా ఉపయోగపడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే ఈ ల్యాబ్‌లు 2014నాటికి ఏర్పాటు చేసే వరకూ పూర్తయ్యేలా లేదు. మొత్తం 1612 పాఠశాలల్లో ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. కానీ ఇప్పటికే 642 పాఠశాలల్లో మాత్రమే ఏర్పాటు చేసినట్లు సమాచారం. తరగతి గదులే లేకపోతే దేశభవిత పాతకాల ప్రాంగణాలలో పడుచు పోసుకొనుందా? దేశభవిష్యత్తు ఎక్కడ ఉదయించనుందా? ఇనేటి శేషప్రశ్న. అనేక విద్యార్థులు పుట్టి పెరిగిన ఊళ్లోనే చదివేపోనపట్టి ఎంతో దూరం విద్యార్థులు, విద్యాపిపాసులు, ఒక విధానం ప్రకారం సాధ్యాసాధ్యాలు ఏర్పాటుకే చేశారు. ఆ పాఠశాలలకు నిరంతరంగా జ్ఞానాన్ని విద్యార్థులు నేర్చుకోవలె పాఠ్యపుస్తకాలు అవసరం ఎంతో వుంది. అవి కూడా పూజ్యం. అక్కడ సర్కారు బడులకు పిల్లలనెయ్యకు పంపు తారు? అదే కావల్సింది ప్రభుత్వానికి. క్రమంగా సర్కార్ పాఠశాలలు మూతపడిపోతాయి. అదే సందర్భంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు మొత్తం సర్కారీ విద్యార్థులను తమ చేతుల్లోకి తీసుకునే వాటిని ప్రపంచవ్యాప్త సర్కారు చేసే ఉంటున్నారు. ఎంత విద్యాద్రోహం జరుగుతుందో? ఒక్కసారి ఆలోచించండి.




## వధువు కావలెను — పెళ్లి సంబంధాలు — వరుడు కావలెను



1. 1982 నవంబరు 10 జననం. ఎత్తు 5'11". చదువు ఎం.టెక్. ఉద్యోగం సి.టి.యస్(చెన్నై). ప్రాజెక్టులీడరు. ప్రస్తుతం కాలిఫోర్నియా(అమెరికా)లో ఉద్యోగం, జీతం నెలకు 2,40,000/-. ఆస్తి విలువ 1కోటి. ఉన్నతమైనరెడ్డి వ్యవసాయకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1983 డిసెంబరు 3 జననం. ఎత్తు 5'7". చదువు ఎం.ఇ(మెకానికల్)యుం.ఎ.ఎస్(ఇంటర్నేషనల్ బిజినెస్, ఫైనాన్స్ కాలిఫోర్నియా(అమెరికా). స్వస్థలం నూర్పుగోదావరిజిల్లా. ఆస్తివిలువ 9కోట్లు. ప్రస్తుతం ఇండియాలోనే ఇక్కడే వ్యాపారం. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం.
3. 1983ఏప్రిల్ 4 జననం. ఎత్తు 5'7.5". చదువు బి.టెక్, యం.యస్.(ఇంగ్లండ్). ఉద్యోగం టావెలెండ్ ఫైల్, లండన్. జీతం 50,000యూరోలు. ఆస్తివిలువ 21/2 కోట్లు. స్వస్థలం చిత్తూరుజిల్లా ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం.
4. 1976ఏప్రిల్ 13 జననం. ఎత్తు 6". చదువు బి.ఎ.టి. మెడికల్ ట్రాన్స్ క్రిప్షన్‌లో ఎడిటర్. ప్రస్తుతం కార్పొరేట్ హాస్పిటల్ ఉద్యోగం. జీతం 60వేలు. ఆస్తివిలువ 5కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా. ఉన్నతమైనరెడ్డి రైతుకుటుంబం.
5. 1981 జూన్ 19 జననం. ఎత్తు 6'8". చదువు యం.బి.ఏ యస్. రెసిడెన్సి డాక్టర్. గ్రీకోస్టేట్ హాస్పిటల్. స్వస్థలం కర్నూలుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివిలువ 4కోట్లు.
6. 1986 ఆగష్టు 2 జననం. ఎత్తు 5'4". చదువు బి.వెటర్నరీసైన్స్. ఉన్నతమైనరెడ్డి రాజకీయకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా ఆస్తివిలువ 2 కోట్లు.
7. 1986 జూలై 16 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్. ఉన్నత మైన మర్యాదగల రెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివిలువ 1కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం ప్రకాశంజిల్లా.
8. 1984 అక్టోబరు 1 జననం. ఎత్తు 5'5". చదువు బి.కే.న.ఎం.ఎస్. ప్రస్తుతనివాసం బెంగుళూరు. స్వస్థలం చిత్తూరుజిల్లా. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివిలువ 2కోట్లు.
9. 1988 మే 22 జననం. ఎత్తు 5'6". చదువు బి.టెక్. ఉద్యోగం టి.సి.యస్. జీతం నెలకు 30,000/-. ఆస్తివిలువ 1కోటి ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం కర్నూలుజిల్లా.
10. 1976 జనవరి 29 జననం. ఎత్తు 5'5". చదువు బి.కాం. ఉద్యోగం ప్రైవేట్ బ్యాంక్. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం బెంగుళూరు.

నిర్వాహకులు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పొట్లపూడివారి వీధి, అరవిందనగర్, నెల్లూరు-4. **98480 34522 94406 39460** బ్రాంచి ఆఫీసు: నెం.3, 10వ లాయర్ వారి పత్రిక సందర్శించండి. నెల్లూరు-3.

PDF Compressor Free Version



# భక్తుల కల్పవల్లి శ్రీ వెంగమాంబతల్లి



నెల్లూరుజిల్లా దుత్తలూరు మండలంలోని నర్రవాడ ఓ మారుమూల మెట్టప్రాంతం. కాని ఆధ్యాత్మిక ప్రదేశంగా రాష్ట్రస్థాయిలో వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలతో ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏటా ఇక్కడ జరిగే వెంగమాంబ బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలోని నలుమూలల నుంచేకాక పరిసర రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, మహా రాష్ట్రల నుంచి కూడా భక్తులు తరలి వస్తుంటారు. మహిమాన్వితురాలైన వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఈ యేడు జూన్ 10న వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆ దేవత పుట్టినింటి వారయిన వడ్డిపాళెంలోని పచ్చవ వంశీయులు పసుపు, కుంకుమలతో ఆలయానికి చేరి పూజలు నిర్వహించారు. పచ్చవ వంశీయుల నివాసంలో జరిగే నిలుపు కార్యక్రమంలో పసుపుదంచే దానికి భక్తులు పోటీపడ్డారు. అక్కడ పసుపు దంచితే తమ కోరికలు ఆ తల్లి తీరుస్తుందని వారి అపారనమ్మకం. 11న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో నర్రవాడ కిటకిటలాడింది. వారు అమ్మవారికి పొంగళ్లు పెట్టి, పంచామృతస్నానాలు చేయించారు. శ్రీ వెంగమాంబ, భర్త గురవయ్యానాయుడు విగ్రహాలకు కుంకుమ పూజ భక్తిశ్రద్ధలతో జరిపి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి జరిగిన గ్రామోత్సవంలో బైనాడోళ్ళ వాయిద్యాలతో, సుగాలీలవీరతాండవంతో భక్తుల్లో అలౌకిక ఆనందాన్ని ప్రోదిచేస్తూ ఉత్సవమూర్తులు రథంపై వైభవంగా దర్శనమిచ్చారు. 12న భక్తుల రద్దీతో నర్రవాడలోని వీధులు కిక్కిరిసిపోయాయి. ఉదయం హంసవాహనంపై వెంగమాంబ దంపతులు భక్తులకు కనువిందు చేశారు. 13న సర్వాలంకార భూషితులైన దంపతుల ఉత్సవమూర్తుల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. రాత్రి వడ్డిపాళెం నుంచి ప్రారంభమైన ప్రదానోత్సవంలో అమ్మణ్ణి నర్రవాడ, గుదివేరిపాళెం, ఉలవవారిపాళెం మీదుగా విహరించి భక్తులను అలరించింది.

## రేంజర్ భలే డేంజర్

# కంచే చేనును మేసినట్లు...



ఎర్రబంగారంను యథేచ్ఛగా స్మగ్లింగ్ చేయటంలో అధికారుల పాత్ర అంతో ఇంతో ఉందనే వదంతులు అప్పుడప్పుడూ వినపడ్తూనే వున్నాయి. అయితే ఫారెస్ట్ అధికారి ఇంట్లోనే లక్షలరూపాయల ఎర్రచందనం డంప్ ఉందంటే ముక్కున వ్రేలేసుకోవాల్సిందే.

ఇక విషయంలోకి వస్తే ఎర్రచందనం స్మగ్లింగ్‌లో అధికారుల మధ్య వాటాల్లో తేడా వచ్చిందంట. స్మగ్లర్లు ఒక్కసారిగా అటవీభూముల నుండి ఎర్రచందనంను తరలించుకుపోవాలంటే ఇటీవల కష్టమౌతుంది. అందుకని ఏకంగా రాపూరు అటవీ శాఖరేంజర్‌తో మాటామంతి జరిగింది. ఆయన తన ఇంటినే ఎర్రచందనం దుంగలుంచుకొనే డంప్‌గా వినియోగిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ మేరకు రాసుకోని అగ్రిమెంటు స్మగ్లర్లుతో ఆయనకు కుదిరింది. ఇది ఎప్పటి నుంచి జరుగుతుందో కానీ, ఇటీవల ఫారెస్ట్ అధికారుల మధ్య స్మగ్లర్లు అందించే డబ్బులో వాటా పొరపొచ్చాలు వచ్చాయి. ఎర్రచందనంను నరకరాదని నిషేధం ఉంది. ఆఖరికి నెల్లూరు పోలీసులు రహస్యంగా తీగలాగారు డొంకకదిలింది. డొంకలో లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం రేంజర్ వెంకటరత్నం ఇంట్లో డంప్ చేసివుంది. అటవీశాఖ ఉన్నతాధికారులు ఇంటి దొంగ విషయంలో వెంటనే ఉలిక్కిపడ్డారు. 11వ తేదీ శ్రీమాన్ వెంకటరత్నం గారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇంతటితోనే సరిపెట్తారో? స్మగ్లర్లకు తోడ్పడినందుకు క్రిమినల్ చర్యలు కూడా చేపడ్తారో? వేచిచూడాలి.

### మరో కోటి ఎర్రచందనం స్వాధీనం :

రాపూరు రేంజర్ సస్పెండ్ అయిన వెంటనే వెంకటగిరి అటవీ అధికారులు జూలు విదిలించారు. వెంకటగిరి మండల పరిధిలోని దేవుని వెల్లంపల్లిలో కోటి రూపాయల విలువచేసే ఎర్రచందనంను తరలిస్తున్న లారీతో సహా పట్టుకున్నారు. ఈ పట్టివేత సినీ ఫక్కీలో జరిగినా పక్కా ఇన్‌ఫర్‌మేషన్‌తోనే జరిగింది. స్మగ్లర్ల మధ్య విభేదాలే ఎర్రచందనం స్వాధీనంలో కీలకపాత్ర వహించినట్లు సమాచారం. స్మగ్లర్లు డ్రైవరూ దొరకలేదు. కానీ వారిపేర్లు మాత్రం అధికారులు సమాచారం అందిందంటూ ఖరారు చేశారు. అంటే ఇదేమీ అటవీశాఖవారి స్వంత ఛేజింగ్ కాదన్నమాట.

# ఎరువులో మట్టి కల్తీ

సాధారణంగా రైతులకు కల్తీవిత్తనాలు, కల్తీ ఎరువులు అమ్మటం సహజం. కల్తీ అంటే ఎరువులాంటి మరేవో గుళికలు, అలాగే విత్తనపురకంలో సాధారణమైన వాటిని కలపటం. మరి ఇప్పుడు కల్తీ ఏ స్థాయికి చేరిందంటే బంకమట్టి, గ్రావెల్‌లను కలిపి రసాయనిక ఎరువులని రైతులకు అమ్ముతున్నారు ఎరువుల వ్యాపారులు. వ్యాపారులంటే అందరూ కాదనుకోండి. ఈ విషయం నాయుడుపేట మండలంలోని అగ్రహారపేట చెరువుకట్ట రైతు అత్తికాయల సుబ్రహ్మణ్యం బయటపెట్టారు. 700 రూపాయలు చెల్లించి బస్తా పొటాష్ అనే రసాయనిక ఎరువును శ్రీకాళహస్తి రోడ్డు సమీపంలోని ఎరువుల దుకాణంలో కొనుగోలు చేశారు. 11వతేదీ ఆ బస్తాను తీసుకెళ్లి యూరియాలో కలిపేందుకు విప్పగా బంకమట్టి, గ్రావెల్ రాళ్లు బయటపడ్డాయి. ఈ విషయాన్ని ఎరువుల దుకాణం యజమానికి తెలపగా, ఆ బస్తా బదులుగా మరో బస్తాను ఇస్తామన్నారు. కాని, సుబ్రహ్మణ్యం రాజీపడకుండా విషయాన్ని వ్యవసాయ అధికారి నాగమోహన్‌కు తెలిపారు. ఆయన దర్యాప్తు చేస్తానని హామీ ఇచ్చారు.

## "తెలంగాణ"

# వేచిచూడాలి









ఉపఎన్నికల తీర్పు కేంద్రసర్కారు గూబ గుయ్యిమనిపించింది. రాష్ట్రంలో జరుగనున్న పెనుమార్పులను ఎవ్వరూ అడ్డుకోగలిగే పరిస్థితిలేదు. ప్రభుత్వాన్ని ఆయన కూలదోస్తే, నేను నిలబెడతాను అన్న మెగాస్టార్ రాజ్యసభ సీటుకు అమ్ముడుపోయాడనే అపవాదు మూటగట్టుకున్నాడు. బీసీలకే రాజ్యాధికారం అని నమ్మి ప్రజారాజ్యం పార్టీలో చేరిన అందరికీ "చేయి" టోపి చేయిచ్చాడాయన. పుట్టుకతోనే కాంగ్రెస్ గాలిపీల్చి, కాంగిపాలు త్రాగి, కాంగి త్రేపు త్రేన్చిన వాడిలా ఉపఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రసంగాలు ప్రజలను ఏ విధంగానూ ప్రభావితం వేయలేకపోయాయన్నది నెల్లూరు పార్లమెంటు ఎన్నికల ఫలితం తేటతెల్లం చేసింది.

ఉపఎన్నికల్లో కేసీఆర్ ఎవరెవరితో అక్రమ సంబంధాలు నెరిపాడో? కానీ, ఉపఎన్నికలయినదాకా ప్రత్యేక తెలంగాణాను ప్రక్కనపెట్టాడు. టీ-కాంగ్రెస్ నేతలంతా లోపల కుళ్లిపోతూ పైకి మేకపోతు గాంభీర్యం చూపుతున్నారు. తాంబూలాలిచ్చాం, తన్నుకుచావండన్నట్లు. ఉపఎన్నికల ఫలితాలు ఎంతమంది రాష్ట్రమంత్రివర్యులకు శ్రీ కృష్ణజన్మస్థాన ప్రాప్తిని కలిగించనున్నాయో?. ఉపఎన్నికలకు 2014 ఎన్నికలకు మధ్య మరోసారి తెలంగాణా ఉద్యమంలో ఎంత మంది శలభాలవనున్నారో? అంతుచిక్కని చిక్కుముడి.

దాదాపు పుష్కరకాలంగా ప్రత్యేక తెలంగాణాను అణిచి పెట్టుకుంటూ వస్తున్నాయి కేంద్ర, రాష్ట్రంలలోని ప్రభుత్వాలు. గత ఎనిమిది సంవత్సరాలలో ఐదు సంవత్సరాలు సోనియా గాంధీ కేంద్రం నుంచి, వైయస్సార్ రాష్ట్రంలో తెలంగాణా మిత్రులనందరినీ గంపక్రింద మూసిపెట్టి వుంచారు. వైయస్సార్ దివంగతుడైనాక అప్పటికే చేవచచ్చిన తెలంగాణా టీయస్సార్ తిరిగి జవసత్వాలు పుంజుకొనే ప్రయత్నం చేసి మూడేళ్లగా రకరకాల ఎత్తు"గడ"ల మీద విన్యాసాలు చేసింది. ప్రజాభిప్రాయానికి ఎదురొడ్డి నిలవటం ఏ రాజకీయపార్టీకి అలవికాదు. కేసీఆర్ స్వంతలబ్ధికోసం ప్రారంభించిన తెలంగాణా నినాదం, ఉద్యమం, ఆ ప్రాంత ప్రజల్లో పాతుకొనిపోయింది. కోరికగా మిగిలిపోయింది. సరైన దిశానిర్దేశం చేయగల సత్తా ఆచార్యులకు కూడా లేదని చరిత్ర నిరూపించింది. ఎన్ని ప్రాణాలు పోయాయో? ఎంత మంది కోటీశ్వరు లైనారో? ఎంత మంది అనాథలైనారో? ఈ 12సంవత్సరాల తెలంగాణా వివిధ, విచిత్ర, వికృత రూపాంతరాల ఉద్యమ శకలాల చరిత్రనుతోడితే అర్థం అవుతుంది. భాగ్యనగరంపై నీలినీడలు అలుముకున్నాయి. పారిశ్రామికంగా ఎంతో ఎదగాల్సిన భాగ్యనగరం చుట్టుప్రక్కల ప్రాంతాలలో నూతన పరిశ్రమలు ప్రారంభం కాకపోగా వున్న పరిశ్రమలు కూడా వలస బాటపట్టాయి. 15సంవత్సరాలు పారిశ్రామికంగా హైద్రాబాదు, తెలంగాణా జిల్లాలు వెనుక పడిపోయాయన్నది అక్షరసత్యం. 2014నాటికి టీ-కాంగ్రెస్ పుట్ట పగులనుంది. సోనియమ్మ డైరెక్షన్, చిదంబరం డైలాగ్స్, వాయిలార్ రవి, గులాంనబీ ఆజాద్ యాక్షన్లకు శుభంకార్డు వేసేందుకు సిద్ధంగా వున్నారు టీ-కాంగ్రెస్ నేతలూ, కార్యకర్తలు కూడా. కేంద్రం ఎన్నికల తాయిలంగా తెలంగాణా ప్రసక్తి తెస్తే తన తలకు తనే కొరివి పెట్టుకోవాల్సి వస్తుంది. ఎట్టక్క మమత తెలంగాణా విభజన అంగీకరించదు. ఎందుకంటే బెంగాల్ నుండి డార్జిలింగ్ విడబడటం ఆమెకిష్టం లేదు. తన ప్రియపుత్రికను, ప్రియశిష్యులను జైలుకు పంపినందుకు కరుణానిధి కసిమీదున్నాడు.

సమయం చూసి సోనియమ్మను కాటేసేందుకు యుపిఏ మిత్ర పక్షాలలో సింహభాగం సిద్ధంగా వున్నాయి. భారతీయ జనతా పార్టీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని యన్‌డిఏను బలోపేతం చేసుకొనే దిశగా పావులు కదుపుతుంది. కేవలం ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ అగ్రనేతగా వున్న సుష్మాస్వరాజ్ రాష్ట్రానికి రావటమే ఈ విషయంను ఖరారు చేస్తోంది.

# ఉత్తరక్రియలు







ప్రేమానురాగాలకు ప్రతిరూపం, మా గుండెల్లో కొలువైన నిలువెత్తు జ్ఞాపకం

మా ఇంటి దైవం, మా తండ్రిగారైన

## శ్రీ చల్లా మల్లారెడ్డి గారు

తేది 08-06-2012 శుక్రవారం స్వర్గస్థులైనారు.

వారి పవిత్రాత్మకు శాంతిని కలిగించమని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు: **చల్లా ఉమామహేశ్వరరెడ్డి**

మరియు **ఇతర కుటుంబసభ్యులు**

**ఉత్తరక్రియలు:** తేది. 20-06-2012 బుధవారం ముత్తుకూరు మండలం, ఈదలవారిపాలెం గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

PDF Compressor Free Version



# అమెరికా పర్యటన

ఇదీ నా కథ - 54
(1924 - 2011)




పోతున్న వాగ్గరికి ఏతమెత్తిన భాష
త్యాగయ్య గొంతుకకు రాగమలదిన భాష
రాయలాస్థానమున - రాణకెక్కిన భాష
అష్ట దిగ్గజకవుల - నలర జేసిన భాష
॥ఎంత॥
నాకు మాటలు నేర్పి - నన్ను మనిషిగ తీర్చి
నా ఊహలకు రూప లావణ్యములు పేర్చి
సహజ కవిగా నన్ను సభికులిందరి ముందు
నిలిపి నా కవితకు వెలుగు చూపిన భాష
"ఎంత కమ్మని భాష మనది
ఎదను కదిపే భాష మనది"

అని ముగించాను. వెంటనే ముందు వరుసలో కూర్చున్న ఒకావిడ లేచి ఒన్స్ మోర్ ప్లీజ్ అని అరిచింది. చూడమ్మా! సభకు కొన్ని సంప్రదాయాలున్నాయి. నాకు నిర్వాహకులు ఇచ్చిన సమయమైపోయింది. వేరుగా భావించకండి అన్నాను.

తర్వాత 'చికాగో' నగర తెలుగు సంఘం తరపున కొందరు నన్ను కలిసి మీ గౌరవార్థం రేపు సాయంత్రం ఒక సమావేశం ఏర్పాటు చేస్తాం. అక్కడైనా మీరు తనివితీరా మాట్లాడాలి. అదే విధంగా అమెరికాలోని ముఖ్య నగరాల్లో గల తెలుగు సంఘాలన్నింటిలోనూ మీరు పాల్గొని తెలుగు భాష తీయందనాలను అందరికీ పంచి పెట్టాలి. అందుకవసరమైన ఏర్పాట్లన్నీ ఆయా సంఘాలు చూసుకొంటాయన్నారు.

వారి కోరిక మేరకు నేను మరుసటి దినం చికాగో నగర తెలుగు సంఘం ఏర్పాటు చేసిన ఇష్టాగోష్ఠి సమావేశంలో పాల్గొని నా ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నాను. అలాగే నేను అక్కడి తెలుగు మిత్రుల సహకారంతో అమెరికాలో చాలా ప్రదేశాలు చూశాను. అందులో ప్రత్యేకంగా పేర్కొనదగినది డిస్నీల్యాండ్.

డిస్నీల్యాండ్ 'వాల్ట్ డిస్నీ' అనే శాస్త్రవేత్త వేలాది ఎకరాలలో సృష్టించిన ఒక మహా అద్భుతం. దాన్ని యథాతథంగా వర్ణించడం ఎంతటి మహాకవికైనా సాధ్యంకాదు. అందులోని ప్రతి అంశం చూపరులను సంభ్రమాశ్చర్యాలలో ముంచి వేస్తుంది. ఆ అద్భుత దృశ్యాలను చూస్తున్నంత సేపు నన్ను నేను మరిచిపోయాను. ఆ ప్రాంగణం మొత్తం చూడాలంటే ఒకరోజు చాలదు. వందకళ్ళయినా చాలవు.

నిజం చెప్పాలంటే డిస్నీల్యాండ్ ఒక అద్భుతం కాదు. అనేక అద్భుతాల సమాహారం. డిస్నీల్యాండ్ మనం పురాణాల్లో చదివిన మయుడు సృష్టికంటే గొప్పగా వుంటుంది.

తర్వాత నేను చూసిన మరో అద్భుతం లాస్ఏంజెల్స్ సమీపంలోని యూనివర్శల్ స్టూడియో. హాలీవుడ్ చిత్రాలతో పాటు కొన్ని విదేశీ చిత్రాలను కూడా అక్కడ నిర్మిస్తారు.

> భారతదేశమెంత ప్రాచీనమైనదో అమెరికా అంత అధునాతనమైంది. కొలంబస్ ఆ ఖండాన్ని కనిపెట్టిన ఆరువందల సంవత్సరాలకే దానిని అద్భుత జనావాసంగా మార్చిన ఘనత బ్రిటీష్ వాళ్ళది.

యూనివర్శల్ స్టూడియోను దర్శించడానికి ప్రతి నిత్యం లక్షలాది మంది వస్తుంటారు. అక్కడ నగరాలకు నగరాలనే శాశ్వత ప్రాతిపదికన నిర్మించిన సెట్లు చిత్ర పరిశ్రమతో సంబంధమున్న ప్రతి వ్యక్తినీ అబ్బుర పరుస్తాయి. తుఫాన్ దృశ్యాలను చిత్రించడానికి ఒక్క బటన్ నొక్కితే చాలు పెనుగాలుల తాకిడికి చెట్లు కూకటివేళ్ళతో సహా కూలిపోతాయి. నీళ్ళు కట్టలు త్రెంచుక ప్రవహిస్తాయి. తిరిగి బటన్ నొక్కితే కూలిపోయిన చెట్లు యధాతథంగా లేచి నిల్చుంటాయి. మన కళ్ల ముందు ప్రవహించిన నీళ్ళన్నీ వెనక్కి వెళ్ళిపోతాయి. ఆ దృశ్యం చూస్తున్నంత సేపు కలా! నిజమా! అన్న భ్రాంతి కలుగుతుంది.

అలా ఆశ్చర్యచకితుల్ని చేసే దృశ్యాలు అడుగడుగునా మనకు దర్శనమిస్తాయి. సముద్ర గర్భాన్ని అందులోని జలచరాలను, పర్వతాలను ఒకటేమిటి అనేక చిత్ర విచిత్రాలను బోట్లో తిరుగుతూ కన్నుల కరువుతీరా చూడవచ్చు. అవన్నీ కృత్రిమంగా సృష్టించినవే.

లాస్ ఏంజిల్స్ నుండి లాస్‌వేగాస్ సుమారు మూడు వందల మైళ్ళుంటుంది. నేనొక తెలుగు మిత్రుడి కారులో బయలుదేరి లాస్‌వేగాస్ వెళ్ళాను. ఆ నగరం పగలంతా నిద్రపోతుంది. రాత్రిపూట మేల్కొని వుంటుంది. అక్కడి ప్రతి క్లబ్బు ఒక ఆనంద నిలయం. విదేశీయులనేకమంది రాత్రి వినోదాల కోసం ప్రతినిత్యం వస్తుంటారు. అక్కడ ముఖ్యంగా జూదం ఎక్కువ. ఆ జూదంలో తెల్లవార్లూ డాలర్ల వర్షం కురుస్తుంది. ఆ దృశ్యాలన్నీ కళ్ళప్పగించి చూస్తూ రాత్రంతా అక్కడే గడిపాం.

తర్వాత అదే మిత్రుడితో కలిసి శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్ళాను. అక్కడ కొన్ని మైళ్ళ పొడవున క్రింద ఆధారమేమీ లేకుండా సముద్రపు పాయమీద నిర్మించిన ఒక బ్రిడ్జి వుంది. దానిని "గోల్డెన్ గేట్ బ్రిడ్జి" అంటారు. దాని ముఖ ద్వారం వద్ద రాసి వున్న వివరాలను చదివితే అమెరికన్ శాస్త్రజ్ఞుల మేధోసంపత్తి ఎంత గొప్పదో మన కర్థమౌతుంది.

భారతదేశమెంత ప్రాచీనమైనదో అమెరికా అంత అధునాతనమైంది. కొలంబస్ ఆ ఖండాన్ని కనిపెట్టిన ఆరువందల సంవత్సరాలకే దానిని అద్భుత జనావాసంగా మార్చిన ఘనత బ్రిటీష్ వాళ్ళది. అందువలన అమెరికాపై సర్వహక్కులు మావేనని బ్రిటీష్ దొరలు ప్రకటించారు. అప్పుడు జార్జి వాషింగ్‌టన్ నాయకత్వంలో అమెరికాలో నివసిస్తున్న బ్రిటీష్ వాళ్ళే సైనికులుగా మారి యుద్ధంలో తెల్లదొరలను తరిమికొట్టి అమెరికాను స్వతంత్ర దేశంగా ప్రకటించారు. అందుకే ఆ దేశ రాజధానికి 'వాషింగ్‌టన్' అని పేరు పెట్టారు.

వాషింగ్‌టన్ అమెరికా రాజధాని మాత్రమే కాదు. ప్రపంచాధి పత్యానికి కేంద్రం కూడా. అమెరికన్ ప్రెసిడెంట్ అధికార నిలయమైన 'వైట్‌హౌస్' వాషింగ్‌టన్‌కు ప్రత్యేక ఆకర్షణ. వైట్‌హౌస్ మన రాష్ట్రపతి నిలయంతో పోలిస్తే చాలా చిన్నది. అది కేవలం 17 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన భవనం. అందులోని గదులు 132 మాత్రమే మన రాష్ట్రపతి భవనం నాలుగు వందల ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఇంద్రభవనం. అందులోని గదుల సంఖ్య 340. వాషింగ్‌టన్‌లో నేనొక చిత్రకళా ప్రదర్శనశాలకు వెళ్ళాను. అందులో మన దేశస్థుడైన 'రవివర్మ' రూపొందించిన తైలవర్ణ చిత్రాలను చూసి ఒక భారతీయుడుగా మురిసిపోయాను.

'వాషింగ్‌టన్' తర్వాత అమెరికాలో చెప్పుకోదగ్గ మహానగరం న్యూయార్క్ ఐక్యరాజ్యసమితి కార్యాలయం అక్కడే ఉంది. ప్రపంచంలోనే గొప్ప వాణిజ్య కేంద్రాలుగా పేరొందిన 'వరల్డ్ ట్రేడ్ సెంటర్' జంట భవనాలు న్యూయార్క్ నగరానికి స్వర్ణాభరణాలు. అక్కడ ఏ రోడ్డుకూ పేరుండదు. నెంబర్లు మాత్రమే ఉంటాయి. న్యూయార్క్‌లో నివసిస్తున్న కొందరు తెలుగు మిత్రులు ఒక రోజు ఆ మహానగరాన్ని ఆమూలాగ్రం చూపించారు. న్యూయార్క్ నగరాన్ని ఆనుకొని ఉన్న సముద్రపు దీవిలో ఆ దేశ స్వాతంత్ర్యానికి చిహ్నంగా నిర్మించిన "లిబర్టీ" విగ్రహం పర్యాటకులను చేయెత్తి పిలుస్తున్నట్లుగా ఉంటుంది.

తర్వాత నేను చూసిన నగరం డెట్రాయిట్. అది ఫోర్డ్ కారుకు రూపకల్పన చేసిన నగరం. ఆ నగరంలో ముఖ్యంగా చూడదగినది ఫోర్డు ఎగ్జిబిషన్. అందులో మొట్టమొదట తయారు చేసిన ఫోర్డ్ కారు ఇప్పటికీ వుంది. తొలిసారిగా విమానాన్ని రూపొందించిన 'రైట్ బ్రదర్స్' ఆ నగరవాసులే. వాళ్ళు దాన్ని ఆకాశంలో విహరింపజేయడానికి పడిన అవస్థను కళ్ళకు కట్టినట్లు మనం ఎగ్జిబిషన్‌లోని ఒక ప్రదర్శన ద్వారా చూడొచ్చు అలా ఎక్కడికక్కడ తెలుగు మిత్రుల సహకారంతో నేను అమెరికాలోని హూస్టన్, ఆర్లాండో, పిట్స్‌బర్గ్ మొదలైన నగరాలు చూశాను.

పిట్స్‌బర్గ్‌లో జాతీయులంతా కలిసి వెంకటేశ్వర ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు. ఆలయంలోని అర్చకులందరూ తిరుపతి నుండి వెళ్ళినవాళ్ళే. ఆ దేవాలయాన్ని సందర్శిస్తున్నంత సేపూ తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఉన్నామన్న అనుభూతి కలుగుతుంది.

డాక్టర్ పి.యస్.రెడ్డిగారు పిట్స్‌బర్గ్‌లోనే ఉంటారు. ఆయన జన్మస్థలం మన రాష్ట్రంలోని వరంగల్ జిల్లా. అయినా మాతృదేశం మీద ఆయనకు గల అభిమానం కొద్దీ హైదరాబాద్‌కు సమీపంలోని శామీర్‌పేటలో కొందరు అమెరికన్ మిత్రుల సహకారంతో మెడిసిటీ హాస్పిటల్ నిర్మించారు. ఆ నిర్మాణంలో నా మిత్రుడు డా॥ ఉండేల మాలకొండారెడ్డి గారు ప్రధాన పాత్ర వహించారు. నేను కూడా యథాశక్తి సహకారం అందించాను.

తర్వాత శామీర్‌పేటలోని హాస్పిటల్‌కు అనుబంధంగా హైదరాబాద్‌లోని సరోవర్ హోటల్ లీజుకు తీసుకొని వై.యస్.చౌదరి సహకారంతో అధునాతనంగా తీర్చిదిద్దారు. శామీర్‌పేటలోని హాస్పిటల్ వద్ద మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు. ఆ కాలేజీ కేవలం మాలకొండారెడ్డి గారి కృషి ఫలితంగా చెప్పవచ్చు.

తర్వాత నేను సందర్శించిన నగరం బఫెల్లో. బఫెల్లోలో మా బావమరిది కుమారుడు శ్రీనివాసులురెడ్డి ఉన్నాడు. అతనే నన్ను ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటైన నయాగరా జలపాతం వద్దకు తీసుకెళ్ళాడు. ఆ మనోహర దృశ్యాన్ని చూస్తునంత సేపు నన్ను నేను మరిచిపోయాను. అంతటితో నా 'అమెరికా యాత్ర' పూర్తయింది.

తర్వాత 'లండన్' వెళ్ళాలనుకున్నాను. మా వియ్యంకుడు నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పెద్ద కుమారుడు డాక్టర్ సురేంద్రనాథరెడ్డి లండన్‌కు రెండు వందల మైళ్ళ దూరంలో 'బారన్స్‌టపుల్' అనే చిన్న పట్టణంలో ఉంటున్నాడు. నేనతనికి ఫోన్ చేసి 16.06.1981వ తేది లండన్ వస్తున్నానని చెప్పాను. నన్ను రిసీవ్ చేసుకోవడానికి సురేంద్రనాథ్ ఆంధ్రపత్రిక సంపాదకులు శివలెంక శంభుప్రసాద్‌గారి అల్లుడు డాక్టర్ పి.యస్.మూర్తి హీత్రో విమానాశ్రమానికి వచ్చారు. ముగ్గురం అక్కడ నుండి ఇండియన్ వై.యం.సి.ఎకి వెళ్ళి భోంచేసి సిటీ చూసేందుకు బైలుదేరాం.

మేం మొట్టమొదటగా చూసింది ట్రఫాల్గర్ స్క్వయర్. అది లండన్ నగరంలో ప్రశస్తమైన కూడలి. అక్కడ నెపోలియన్ చక్రవర్తిని యుద్ధంలో ఓడించిన ఆర్మీ జనరల్ 'లార్డ్‌నెల్సన్' విగ్రహముంటుంది. వేలాది పావురాళ్ళు అక్కడ మాటిమాటికీ పైకి ఎగురుతూ చేసే కోలాహలం చూసి తీరవలసిందే.

అక్కడ నుండి 'బకింగ్ హోం ప్యాలెస్'కు వెళ్ళాం. అది 'బ్రిటీష్ రాజభవనం'. 'క్వీన్ ఎలిజబెత్' అందులోనే ఉంటారు. కాని రాజప్రసాదం లోపల ప్రవేశించేందుకు ఎవ్వరినీ అనుమతించరని తెలిసింది. గేటు వద్ద నుండే ఆ భవన నిర్మాణ కౌశలాన్ని కంటికందినంత వరకు చూసి డౌనింగ్ స్ట్రీట్‌కెళ్ళాం. బ్రిటీష్ ప్రధానిగా ఎవరున్నా ఆ వీధిలోని పదవ నెంబర్ బంగళా వారి నివాసం. మిగతా మంత్రులు కూడా అక్కడే వుంటారు. ఆంధ్రప్రదేశ్ మంత్రుల ఇళ్ళ ముందు కనిపించే హంగు ఆర్భాటం అక్కడ మచ్చుకైనా అగుపించదు.


తర్వాత బ్రిటీష్ పార్లమెంట్ భవనం చూశాం. అది చాలా పురాతనమైన కట్టడం. థేమ్స్ నది ఒడ్డున నిర్మించిన ఆ కట్టడం ఆంగ్లేయుల వాస్తు నైపుణ్యానికి అద్దం పడుతుంది. ఆనాటి పర్యటన అంతటితో చాలించి తిరిగి వై.యం.సి.ఎ.కి వెళ్ళి భోం చేసి ఆ రాత్రి అక్కడే పడుకున్నాం.

17వ తేది ఉదయం లండన్ భూగర్భంలో నిర్మించిన 'ట్యూబ్ ట్రయిన్'లో రెండు గంటలు తిరిగాం. అది ఎంత అద్భుతంగా ఉన్నా నేను ఆశ్చర్యపోలేదు, ఆనందించనూ లేదు. దాని నిర్మాణానికి అయిన ఖర్చులో ఎక్కువ భాగం మనదేశం నుండి దోచుకున్నదే గదా అని బాధపడ్డాను.

(ఇంకా వుంది)

## స్వయంగా పరిశీలించా...
## అంతా ప్రశాంతమే

- జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్



ఉపఎన్నికల సందర్భంగా నెల్లూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, మర్రిపాడు, ఆత్మకూరు, ఉదయగిరి, వింజమూరు, కలిగిరి, కావలిలలో ఎన్నికల ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించానన్నారు నెల్లూరు జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్. కావలి డిఎస్పీ కార్యాలయంలో 12వతేదీ ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 15రోజులుగా పక్కా ప్రణాళికతో పోలీస్ యంత్రాంగాన్నంతా ఉపఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరుగకుండా వుండే విధంగా సిద్ధంచేశామన్నారు. 191 మంది ఎస్ఐల పర్యవేక్షణలో పారా మిలటరీదళాలు, రూట్‌మొబైల్స్, పకడ్బందీగా వ్యవహరించాయని ఆయన పేర్కొన్నారు. ఎక్కడో కొన్ని స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని వివరించారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న పోలీసు యంత్రాంగం కృషిని ఆయన ప్రశంసించారు. ఎన్నికల సంఘం అనుమతిలేని 186వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్‌చేశామని, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా 464మందిని అదుపులోకి తీసుకోవలసి వచ్చిందని పేర్కొన్నారు.

మొత్తంమీద జిల్లాలో ఉపఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయని వివరించారు. మర్రిపాడు మండలం పొంగూరు కండ్రిగకు చెందిన శేషమ్మ అనే మహిళ ఓటు వేసేందుకు బూతు వద్దకు వచ్చి ఈవీయం వద్దే కుప్పకూలి మరణించటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో స్క్వాడ్ అడిషనల్ ఎస్పీ సుంకర సత్యనారాయణ, కావలి డిఎస్పీ శ్రీమతి ఇందిర, సిఐలు ప్రసాద్, రాంబాబులు కూడా వున్నారు.

## పోలీసుకు అభినందనలు

నెల్లూరు పార్లమెంటు, ఉదయగిరి శాసనసభ స్థానాలకు జరిగిన ఉపఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విధులు నిర్వహించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ బి.వి.రమణ కుమార్ అభినందనలు తెలియజేశారు. 12వతేదీ ఎన్నికల విధులను సమర్థంగా నిర్వహించిన సిబ్బందికి నెల్లూరులో ఆయన స్వయంగా ప్రశంసాపత్రాలను అందజేశారు.

అలాగే కావలి, గూడూరు, ఆత్మకూరు డివిజన్‌లలోని అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు పంపారు. వాటిని ఆయా డివిజన్‌లలో డిఎస్పీలు అందజేస్తారు.

PDF Compressor Free Version



# 'దేశం' డీలా!

ఈ ఉపఎన్నికల ఫలితాలు తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు మింగుడుపడడం కష్టమే. ఒక పట్టాన జీర్ణించుకునేలా వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థుల మెజార్టీలు లేవు. కాంగ్రెస్‌వాళ్లు కనీసం రెండుచోట్లన్నా గెలిచి, ఇంకొన్ని చోట్ల రెండోస్థానంలోనన్నా నిలిచారు. కాని తెలుగుదేశం చాలాచోట్ల మూడోస్థానానికి పోయింది. తెలుగుదేశంపార్టీకి అనుకూల వాతావరణం వుందనుకున్న పత్తిపాడు, మాచర్ల, రాయదుర్గం వంటి నియోజకవర్గాలలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ విజయాలు సాధించారు. నెల్లూరు లోక్‌సభలో సైతం ఆ పార్టీ మూడోస్థానంలోకి పోవడమే కాదు, డిపాజిట్‌ను సైతం కోల్పోయింది.

ఈ ఫలితాలను బట్టి చూస్తే వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కేవలం కాంగ్రెస్ ఓట్లకే గండి కొట్టలేదు. తెలుగుదేశం ఓటుబ్యాంకుకు సైతం భారీగా గండికొట్టినట్లయ్యింది.

జగన్ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీని స్థాపించినప్పుడు కాంగ్రెస్ కేడర్ ఎక్కువగా ఆయన వెంట వెళ్లింది. తెలుగుదేశం కేడర్ అలాగే వుందని భావించారు. కాంగ్రెస్ ఓటును వైయస్సార్ కాంగ్రెస్ చీలిస్తే తెలుగుదేశం లబ్ధిపొందుతుందని కూడా ఊహించారు. కాని జగన్ ధాటికి కాంగ్రెస్ ఓటే కాదు, తెలుగుదేశం ఓటు బ్యాంకు సైతం చెల్లాచెదురయ్యిందని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయి. అసలే రెండుదఫాలుగా అధికారానికి దూరంగా వుండడంతో 'దేశం' శ్రేణులు ఎంతో దిగులుతో వున్నాయి. ఈ ఫలితాల దెబ్బతో ఆ పార్టీ దిక్కుతోచని స్థితిలో పడడం ఖాయం.

- మేకపాటి సోదరులకు

# రికార్డ్ మెజార్టీలు!

వై.యస్. కుటుంబానికి మేకపాటి సోదరులు జన్మజన్మలకు ఋణపడివుండాలేమో! ఎందుకంటే రాజకీయంగా వారి విజయాలకు వై.యస్. కుటుంబం అంతగా చేయూతనిస్తుంది. ఎప్పుడుచూసినా వారివారి నియోజకవర్గాలలో వారి మీద ప్రజలలో వ్యతిరేకత వుంటుంది. కాని వై.యస్. గాలిలో ఇట్టే గెలిచేస్తుంటారు. 2004, 2009లలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఎంపీగా, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా వై.యస్. గాలిలోనే విజయం సాధించారు. వై.యస్. మరణానంతరం తలెత్తిన పరిణామాలలో జగన్ వెంట నడిచిన మేకపాటి సోదరులు ఈరోజు ఆయన ఇమేజ్‌తోనూ రికార్డ్ మెజార్టీలు సాధించారు. నెల్లూరు లోక్‌సభ పరిధిలోచూస్తే ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలోనూ భారీ మెజార్టీలు వచ్చాయి. నెల్లూరు రూరల్‌లో 43,940, నెల్లూరు నగరంలో 43,109, కోవూరులో 53,468, కావలిలో 47,865, ఉదయగిరిలో 33,871, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరులో 35,137, మరో మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కందుకూరులో 28,946ఓట్ల మెజార్టీలు రావడం విశేషం. నెల్లూరు లోక్‌సభ చరిత్రలో మేకపాటి రాజమోహన్‌రెడ్డిదే భారీ మెజార్టీ అయ్యింది. 2,91,745ఓట్ల మెజార్టీ గతంలో నెల్లూరు నుండి ఎవరికీ రాలేదు. ఉదయగిరి చరిత్రలో సైతం భారీ మెజార్టీతో గెలిచిన రికార్డ్ చంద్రశేఖర్‌రెడ్డి సొంతమైంది.



జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి బి.శ్రీధర్ నుండి ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న నెల్లూరు పార్లమెంటు వైకాపా అభ్యర్థిగా గెలుపొందిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి అసెంబ్లీ నుండి వైకాపా అభ్యర్థిగా విజయం సాధించిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు.

# వై.యస్. గాలి... కాంగ్రెస్ ఖాళీ!

(మొదటిపేజీ తరువాయి)

కాబట్టి కొంతమంది ఎమ్మెల్యేలు తమ పనుల కోసం మనసు చంపుకుని కాంగ్రెస్‌లో వుంటున్నారు. ఈ ఉపఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత ఇలాంటి నాయకులు ఇక కాంగ్రెస్‌లో నిలిచే పరిస్థితి లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ మునిగేపడవలాంటిదని అర్థమైపోయింది. అదే జగన్‌పార్టీ అయితే లేటెస్ట్‌గా తయారుచేసిన స్పీడ్‌బోట్‌లాంటిది. కాబట్టే కాంగ్రెస్ నాయకులు అందులోకి జంప్ చేయడానికి ఇక సిద్ధపడతారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఇక కోలుకునే పరిస్థితులు కూడా లేవు. ప్రజలలో ఆ పార్టీ పట్ల ఎంత వ్యతిరేకత వుందనేది ఈ ఫలితాలతోనే వెల్లడైంది. భవిష్యత్‌లో ఆ పార్టీని గెలిపించడానికి వై.యస్. లాంటి నాయకుడు కూడా లేడు. చిరంజీవి, కిరణ్‌కుమార్‌రెడ్డి, బొత్స సత్యనారాయణలను చూసి ప్రజలు ఓట్లేసే పరిస్థితులు లేవు. కాంగ్రెస్‌లో వుంటే తాము కూడా మునగడం ఖాయమనుకున్న నేతలు ఎక్కువ మంది వైయస్సార్ కాంగ్రెస్ వైపు పరుగులు తీసే అవకాశాలున్నాయి. మొత్తానికి ఈ ఉపఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ బంగ్లా అధోగతి!

# జగన్‌కే జై

(మొదటిపేజీ తరువాయి)

సూపర్‌స్పీడ్‌తో తిరిగింది. దీంతో ఉపఎన్నికలు జరిగిన నెల్లూరు లోక్‌సభస్థానంతో పాటు 15అసెంబ్లీ స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, రెండు స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. తెలంగాణలోని పరకాలలో మాత్రం తెలంగాణ సెంటిమెంట్ ప్రభావంతో టీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం జరిగింది. చివరి రౌండ్‌వరకు ఉత్కంఠభరితంగా సాగిన పోరులో టీఆర్ఎస్ అభ్యర్థి భిక్షపతి స్వల్ప మెజార్టీతో, అదికూడా వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ మీద గెలవడం విశేషం. దీనిని బట్టి తెలంగాణలో సైతం జగన్ హవా ఉందనేది స్పష్టమవుతుంది. దీంతో రాష్ట్ర శాసనసభలో వైయస్సార్ కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 17కి, పార్లమెంట్‌లో రెండింటికి చేరింది.

ఇప్పుడు ఉపఎన్నికలు జరిగిన స్థానాలలో తిరుపతి, ఆళ్లగడ్డ అసెంబ్లీలు తప్పించి మిగతా స్థానాలన్నీ కాంగ్రెస్‌పార్టీవే! 2009లో వీరంతా కాంగ్రెస్ అభ్యర్థులుగా గెలిచిన వాళ్లే! అలాగే ఆళ్లగడ్డ నుంచి ప్రజారాజ్యం అభ్యర్థిగా భూమా శోభానాగిరెడ్డి గెలవడం జరిగింది. చిరంజీవి రాజ్యసభకు పోవడంతో తిరుపతికి ఉపఎన్నికలు రావడం జరిగింది. ఈ ఉపఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీచేసిన అభ్యర్థులు ఆషామాషీ మెజార్టీతో గెలవలేదు. నర్సన్నపేట, తిరుపతి అభ్యర్థులు మాత్రమే కొద్ది మెజార్టీలతో గెలిచారు. మిగతా 13 నియోజకవర్గాలలో అభ్యర్థులు భారీమెజార్టీలను కైవసం చేసుకున్నారు. అత్యధికంగా రాయచోటి అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి 56వేలపైచిలుకు మెజార్టీతో విజయం సాధించడం విశేషం. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన నెల్లూరు లోక్‌సభ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి 2,91,745ఓట్ల భారీ మెజార్టీతో గెలవడం నెల్లూరుజిల్లా రాజకీయ చరిత్రలో ఓ రికార్డ్.

వై.యస్.మరణానంతరం జరిగిన పరిణామాలలో వీరంతా జగన్ వైపునిలిచారు. అంతేకాకుండా జగన్ అక్రమాస్తులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో వై.యస్. పేరును చేర్చడాన్ని నిరసిస్తూ తమ పదవులకు రాజీనామాలు చేసి, మేం సోనియాగాంధీ బొమ్మతో కాదు వై.యస్. బొమ్మ పెట్టుకుని గెలిచామని చాటిచెప్పాలనుకున్నారు. మళ్లీ రాజీనామాలు చేసిన వాళ్లే పోటీకి నిలబడ్డారు. ఇక్కడనుండి మొదలైంది అసలుసిసలైన సమరం. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగా వుంది. వై.యస్. చనిపోయాక ఆ పార్టీకి దిక్కుదిశానం లేకుండా పోయింది. సమర్థవంతమైన నాయకత్వం లోపించింది. ఎవరికి వాళ్లే నాయకులు... ఎవరికి వారే హీరోలు... ఒకప్పుడు కాంగ్రెస్ నాయకులంతా వై.యస్.ను మహానుభావుడని పొగిడారు. జగన్ సొంత కుంపటి పెట్టాక అదే నోళ్లతో వై.యస్.ను విమర్శించసాగారు. ఓదార్పుయాత్రతో జగన్ జనంలోకి వెళ్లాడు. జన సునామీని సృష్టించాడు. జగన్ దెబ్బకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక, సహకార ఎన్నికలను జరపడానికి కూడా భయపడింది. కడప, పులివెందుల ఉపఎన్నికలు చూస్తే రికార్డు మెజార్టీలు... నిన్నటి కోవూరు ఉపఎన్నిక చూస్తే భారీ మెజార్టీ... మరి ఈ ఉపఎన్నికలలో కూడా అందుకు భిన్నంగా ఫలితాలు వుండకపోవచ్చునని కాంగ్రెస్ నేతలు ఊహించారు. ఉపఎన్నికలు జరుగుతున్న అన్ని సీట్లలో గెలవలేమని వారికి తెలుసు. కనీసం కొన్ని సీట్లయినా గెలిచి పరువు కాపాడుకోవాలనుకున్నారు. అధమపక్షంగా మూడుసీట్లు గెలిచినా తల ఎత్తుకోవచ్చునని భావించారు. అందుకే అన్నిచోట్ల గట్టి అభ్యర్థులనే వెదికివెదికి పట్టారు. మందీమార్బలాన్ని దించారు. డబ్బు, మద్యంకు లెక్కే లేదు. ఎన్నికల కాంపెయిన్ మొదలుకాగానే జగన్ అరెస్ట్... ఇదే సమయంలో కాంగ్రెస్ నాయకులు జగన్ మీద దాడి ముమ్మరం చేసారు... ఢిల్లీ నుండి కొందరు అగ్రనేతలు దిగొచ్చారు. రాష్ట్రస్థాయిలో కిరణ్‌కుమార్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, చిరంజీవి వంటి వాళ్లు ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. వీళ్లు చేసిన ప్రచారం వల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు తగ్గి వుంటాయేమోగాని ఒక్క ఓటన్నా అదనంగా వచ్చివుండదు. అయితే ఈ ఎన్నికలలో చిరంజీవి చాలా తెలివిగా వ్యవహరించారనే చెప్పవచ్చు. మొత్తం 18సీట్లుకు గాను ఆయన మూడుసీట్లకు మాత్రమే బాధ్యత తీసుకుంటానని చెప్పి నర్సాపురం, రామచంద్రాపురం, తిరుపతి నియోజకవర్గాలకు బాధ్యత వహించారు. ఈ మూడు నియోజకవర్గాల్లో కూడా కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా వుండడంతో ఆయన ముందుచూపుతో వ్యవహరించారు. ఆయన ఆలోచనకు తగ్గట్లే నర్సాపురం, రామచంద్రాపురంలలో ఆయన సామాజికవర్గ ప్రభావం బాగానే పనిచేసి ఆ రెండు చోట్ల కాంగ్రెస్ గెలిచింది. చిరంజీవి పరువు నిలిచింది.

మరోపక్క తెలుగుదేశం అభ్యర్థులను నిలబెట్టింది గాని పరిస్థితి ఏంటనేది చంద్రబాబు రోడ్‌షోలలోనే వెల్లడైంది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలు రెండోస్థానంకోసం పోటీపడ్డాయి తప్పించి గెలుపు మీద వారికి ఎక్కడా ఆశలేదు. కాకపోతే ఒకట్రెండు సీట్లు దక్కినా అదృష్టమనుకున్నారు. కొన్ని చోట్ల తెలుగుదేశంపార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. నెల్లూరు లోక్‌సభలోనూ ఆ పార్టీ డిపాజిట్‌ను కోల్పోయింది.

రాష్ట్ర ప్రజలు వై.యస్.ను మరచిపోలేదు. ఆయన చేసిన మంచిపనులను మరచిపోలేదు. ఎందుకంటే అంత తొందరగా మరచిపోవడానికి వాళ్లేం కాంగ్రెస్ నాయకులు కాదు కదా! తమ మనసుల్లో వై.యస్. జ్ఞాపకాలను గుర్తుంచుకున్నారు కాబట్టే ఫ్యాన్ గుర్తు మీద గుద్దేసారు. ఓట్ల తుఫాన్ ఇలా వుంటుందని చూపించారు. జనంలో వున్నా జైల్లో వున్నా జగన్ వెంటే మేమంటూ చాటిచెప్పారు.

## ప్రజాతీర్పుకు కట్టుబడి ఉంటా...



నెల్లూరు నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తానని నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి, రాజ్యసభసభ్యులు డా॥ టి.సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటమి విషయాన్ని పక్కనపెడితే అతి తక్కువ కాలంలోనే నెల్లూరు ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆ బంధాన్ని ఎప్పటికీ కొనసాగిస్తానన్నారు. ఈ ఎన్నికలలో గెలుపొందిన వైకాపా అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. అలాగే తన కోసం కష్టపడ్డ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేసారు.






Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2. Main Road, Magunta Layout. NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**.